# ప్రజాప్రశ్న

తెలుగు దినపత్రిక

Connect us - @prajaprashna

సంపుటి: 3 సంచిక: 181, పేజీలు - 08

బుధవారం, సెప్టెంబర్ 27, 2023 వెల: 5 రూ/.

Published from Hyderabad, Nalgonda, Karimnagar, Warangal, Khammam, Vijayawada, Vishakhapatnam,Tirupati



MAHESH KUMAR KOVURY CELL:9885824338

STOOP TAILORS&TEXTILES

SUITING,SHIRTING&READYMADES MEN'S WEAR&KID'S WEAR

18-3-4, BESIDE OLD POLICE STATION, CHATRINAKA


## కొత్త పథకాలు..
# వారే టార్గెట్

- బీఆర్ఎస్ మేనిఫెస్టోలో కొత్త పథకాలు
- ఎన్నికలకు సిద్ధమైన బీఆర్ఎస్
- అన్ని వర్గాలను ఆకట్టుకునేలా రూపకల్పన

**హైదరాబాద్ (ప్రశ్న న్యూస్)** తెలంగాణలో ఎన్నికలకు సమయం దగ్గర పడుతోంది. దీంతో అన్ని పార్టీలు ఎన్నికల సమరానికి రెడీ అయిపోయాయి. బీఆర్ఎస్ పార్టీ ఇప్పటికే ఓ అడుగు ముందుకేసి 115 నియోజకవర్గాలకు అభ్యర్థులను కూడా ప్రకటించింది. ఈ వచ్చే నెల 16న వరంగల్‌లో భారీ బహిరంగ సభ ఏర్పాటు చేసేందుకు సిద్ధమైంది. ఆ సభలో పార్టీ మేనిఫెస్టోను రిలీజ్ చేస్తామని సీఎం కేసీఆర్ ఇదివరకే ప్రకటించారు. ఇక తెలంగాణలో ప్రస్తుతం అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారు. గత ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరచని అనేక కొత్త పథకాలను ప్రజలకు అందిస్తున్నారు. ఈసారి మేనిఫెస్టోలో కొత్త పథకాలను పొందుపరచాలని బీఆర్ఎస్ పార్టీ భావిస్తున్నట్లు తెలుస్తోంది. ముఖ్యంగా రైతులు, యువతతో పాటు మహిళలపై దృష్టి సారించి వారిని ఆకట్టుకునేలా మేనిఫెస్టో తయారు చేసేందుకు గులాబీ బాస్ సిద్ధమవుతున్నట్లు సమాచారం. అందులో రైతులకు ఉచితంగా ఎరువులు అందించడం, నిరుద్యోగ భృతి, ఆసరా పింఛన్ల పెంపుదల, కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ పెంపుదల తదితర అనేక పథకాలు ఉన్నట్లు తెలిసింది. ఇటీవల తెలంగాణా కాంగ్రెస్ తుక్కుగూడ బహిరంగ సభలో ఆరు గ్యారంటీలను ప్రకటించింది. ఆ స్కీములపై ఇప్పుడు ఓటర్లలో చర్చ కూడా జరుగుతోంది. దీంతో బీఆర్ఎస్ కూడా కొత్త పథకాలతో ఆకట్టుకోవాలని ప్రయత్నిస్తున్నట్లు తెలిసింది. అక్టోబరు 16న వరంగల్‌లో జరిగే పార్టీ బహిరంగ సభలో బీఆర్ఎస్ ఎన్నికల మేనిఫెస్టోను కేసీఆర్ ప్రకటించనున్నారు. ఆ మేనిఫెస్టోలో కొత్త పథకాలతో పాటు ప్రస్తుతం ఉన్న పథకాలకు మరింత ప్రయోజనం చేకూరేలా ప్రకటన ఉంటుందని పార్టీ వర్గాలు వెల్లడిస్తున్నాయి.రైతుబంధు తరహాలో రెండు వ్యవసాయ సీజన్లలో రైతులకు ఉచితంగా ఎరువులు (యూరియా, డీఏపీ, ఎన్‌పీకే)లను ప్రకటించాలని సీఎం భావిస్తున్నట్లు బీఆర్ఎస్ వర్గాలు తెలిపాయి. రూ. లక్ష వరకు వ్యవసాయ రుణాల మాఫీ ఈసారి కూడా ప్రకటించనున్నట్లు సమాచారం. అన్ని రకాల ఆసరా పెన్షన్ మొత్తాలను రూ1,000 పెంచాలని కూడా సీఎం యోచిస్తున్నట్లు సమాచారం. ఇటీవల వికలాంగుల పెన్షన్‌ను నెలకు రూ.3,016 నుంచి రూ. 4,016కు పెంచగా.. మిగతా వారికి కూడా రూ. వెయ్యి పెంచేందుకు కసరత్తు చేస్తున్నట్లు తెలుస్తోంది. గత ఎన్నికల మేనిఫెస్టోలో ప్రకటించి

6లో

## కేంద్రంపై సుప్రీం కోర్టు
# సీరియస్

- జడ్జీల నియామకాన్ని ఆలస్యం చేస్తున్న కేంద్రం



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) జడ్జీల బదిలీలు, నియామకాల కోసం హైకోర్టు సిఫార్సులను కొలీజియంకు పంపకుండా కేంద్ర ప్రభుత్వం ఆలస్యం చేస్తుండటంపై సుప్రీం కోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. వివిధ హైకోర్టులు గత 10 నెలలుగా 80 మంది జడ్జీల బదిలీలు, నియామకాల కోసం కొలీజియంకు పంపిన సిఫార్సుల్ని తొక్కిపెట్టడంపై సీరియస్ అయింది. కేంద్రం జాప్యంపై దాఖలైన పిటిషన్లపై ఇవాళ జస్టిస్ సంజయ్ కిషన్ కౌల్, జస్టిస్ సుధాన్షు ధులియాతో కూడిన సుప్రీం కోర్టు ధర్మాసనం విచారించింది.

### కేంద్రంపై ధిక్కార చర్యలు తీసుకోవాలంటూ పిటిషన్

కొలీజియం సూచనలను క్లియర్ చేయడానికి కోర్టు నిర్దేశించిన సమయపాలనను పాటించనందుకు కేంద్ర

6లో

## రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో నారా లోకేశ్ భేటీ

- స్కిల్ డెవలప్ మెంట్ వ్యవహారంలో చంద్రబాబు అరెస్ట్
- ఢిల్లీలో మకాం వేసిన నారా లోకేశ్
- జాతీయ మీడియాకు తమ బాణీ వినిపించిన వైనం
- ప్రముఖులను కలుస్తూ మద్దతు కూడగడుతున్న టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి



న్యూఢిల్లీ (ప్రశ్న న్యూస్) టిడిపి అధినేత, మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు స్కిల్ డెవలప్మెంట్ కేసులో అరెస్టై రాజమండ్రి సెంట్రల్ జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న విషయం తెలిసిందే. ప్రస్తుతం

6లో

## ఇప్పటివరకు ఒక లెక్క..
# ఇక నుంచి ఓ లెక్క

- ఎన్నికల కోసం జగన్ టాప్ గేర్

- ఎన్నికల కోసం సిద్ధమవుతున్న సీఎం జగన్
- పార్టీ నేతలకు దిశా నిర్దేశం చేసిన జగన్
- ఇక నుంచి గేర్ మార్చాలని నేతలకు సూచన



**అమరావతి (ప్రశ్న న్యూస్)** వచ్చే ఎన్నికల కోసం ఏపీ సీఎం జగన్మోహన్ రెడ్డి ఇప్పటి నుంచే వ్యూహాలు మొదలుపెట్టారు. ఇప్పటి వరకు ఒక లెక్క ఇక నుంచి ఓ లెక్క అన్నట్టుగా వ్యూహాలకు పదును పెట్టారు. వచ్చే ఎన్నికల్లో 175 సీట్లకు గానూ 175 సీట్లు గెలవాలనే లక్ష్యంతో పని చేయాలని మరోసారి పార్టీ నేతలకు సీఎం జగన్ సూచించారు. 175 సీట్లు గెలవడం అసాధ్యమేమీ కాదని కొంచెం కష్టపడితే గెలవొచ్చని ధీమా వ్యక్తం చేశారు. తాడేపల్లిలోని క్యాంపు కార్యాలయంలో పార్టీ నేతలతో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంపై జగన్మోహన్ రెడ్డి సమీక్షా సమావేశం

6లో

# 6 నెలల్లో రిటర్న్ గిఫ్ట్ పక్కా ఇస్తా

- సీఎం జగన్‌కు లోకేష్ చాలెంజ్

- ఢిల్లీలో రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలిసిన లోకేష్
- ఇన్నర్ రింగ్ రోడ్డు స్కాం కేసులో తనను చేర్చటంపై స్పందన
- జగన్‌కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చే బాధ్యత తనదేనంటూ స్పష్టం



**న్యూఢిల్లీ / అమరావతి (ప్రశ్న న్యూస్)** నాలుగు దశాబ్దాలకి పైగా స్వచ్ఛ రాజకీయాలు చేసిన చంద్రబాబుని అక్రమ అరెస్టు చేసి మాకు జగన్ గిఫ్ట్ ఇచ్చాడని, ఆరు నెలల్లో జగన్ కి రిటర్న్ గిఫ్ట్ ఇచ్చే బాధ్యత వ్యక్తిగతంగా తానే తీసుకుంటానని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ ప్రతినబూనారు. తెలుగుదేశం పార్లమెంటరీ పార్టీ ఆధ్వర్యంలో ఢిల్లీలో మంగళవారం గౌరవ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముని కలిసి 2019 నుంచి ఏపీలో ప్రతిపక్ష పార్టీలపై జరిగిన అరాచకాలు, స్కిల్ కేసులో చంద్రబాబు గారి అక్రమ అరెస్టు రాష్ట్రపతి దృష్టికి తీసుకెళ్లారు. అనంతరం మీడియాతో లోకేష్ మాట్లాడారు.

### ఇన్నర్ రింగ్‌తో నాకేం సంబంధం

రాష్ట్రంలో ప్రతిపక్షాల గొంతును జగన్ నొక్కుతున్నారని, సామాజిక మాధ్యమాల్లో ప్రభుత్వాన్ని ప్రశ్నించే పోస్టులు పెట్టినా కేసులతో వేధిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇన్నర్ రింగ్ రోడ్డు, ఫైబర్ గ్రిడ్, స్కిల్ డెవలప్‌మెంట్ కేసులతో తనకు సంబంధం ఏంటని ప్రశ్నించారు. ఇన్నర్ రింగ్ రోడ్డు లేకపోయినా కేసు ఎలా పెట్టారో అర్థం కావడం లేదన్నారు. రోజుకో వదంతి, తప్పుడు కేసులతో ప్రతిపక్షాన్ని వేధిస్తున్నారన్నారు. యువగళం పాదయాత్ర ప్రారంభించాలని అనుమతులు కోరామని, ప్రభుత్వానికి సమాచారం ఇచ్చామని, వెంటనే తన పేరుని ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో చేర్చి గిఫ్ట్ ఇచ్చారని, రిటర్న్ గిఫ్ట్ ఇవ్వాల్సిన బాధ్యత తనపై ఉందన్నారు. యువగళం పాదయాత్ర ప్రారంభానికి అన్ని అనుమతులకి దరఖాసు

6లో

## జోష్ లో కాంగ్రెస్,
# సప్పుడు లేని బీజేపీ

- బండి దిగాక జోరు తగ్గిందా.?



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో మరో రెండు నెలల్లో ఎన్నికలు రాబోతున్నాయి. అధికార బీఆర్ఎస్ పార్టీ 115 మందితో అభ్యర్థుల తొలి జాబితాను ఇదివరకే ప్రకటించి యుద్ధ రంగంలో దిగిపోయింది. కానీ, మొన్నటి వరకు బీఆర్ఎస్ కు తామే ప్రత్యామ్నాయం అని చెప్పుకున్న బీజేపీలో సప్పుడు లేదు. చేరికలతో కాంగ్రెస్ పార్టీలో కొత్త జోష్ నెలకొంటే బండి సంజయ్ రాష్ట్ర అధ్యక్షుడి నుంచి దిగిపోయాక ఆ పార్టీలో జోష్ తగ్గింది. అసలేందకీ పరిస్థితి అన్నది ఇక్కడ తెలుసుకుందాం. డిసెంబర్ ఫస్ట్ వీక్ లో తెలంగాణలో ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ తొలి వారం తరువాత ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. ఈ తరుణంలో ఊపు మీదున్న బీజేపి రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ను ఆ పదవి తొలగించారు. బీజేపీ కి సపరేట్ గా ఉన్న లెక్కల ఆధారంగా మంచి జరుగుతుందనే ఆ నిర్ణయం తీసుకున్నారు. ఐతే బండి సంజయ్ తెచ్చిన ఊపును కొత్తగా వచ్చిన బీజేపీ రాష్ట్ర బాస్ కిషన్ రెడ్డి ముందుకు తీసుకెళు న్నారా.? అంటే లేదనే చెప్పుకోవాల్సిన పరిస్థితి కనిపిస్తోంది. ఆ మధ్య చేపట్టిన నిరుద్యోగ దీక్ష తప్ప జనాల్లోకి వెళ్లేలా భారీ కార్యక్రమాలు చేపట్టలేదు. దానికి కూడా పెద్దగా ఆదరణ దక్కలేదని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. ఎందుకంటే బండి సంజయ్ మాటలు జనాలకు బాగా కనెక్ట్

6లో

# గవర్నర్ వ్యవస్థ అవసరమా.?

- గవర్నర్ పదవికి తమిళిసై అన్‌ఫిట్



హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) ఈ దేశంలో గవర్నర్ పోస్టు అవసరమా.? అని కేటీఆర్ ప్రశ్నించారు. గవర్నర్ వ్యవస్థను అడ్డుపెట్టుకుని, ప్రజల చేత ఎన్నుకోబడ్డ ప్రభుత్వాలను అప్రతిష్టపాలు చేయడం సరికాదన్నారు. కేబినెట్ సిఫారసు చేసిన ఎమ్మెల్సీలను గవర్నర్ రిజెక్ట్ చ్యేడంపై కేటీఆర్ తెలంగాణ భవన్‌లో మీడియాతో మాట్లాడుతూ జాతీయ పార్టీలుగా చెప్పుకునే కాంగ్రెస్, బీజేపీకి ఒక నీతి. పరస్పరం సహకరించుకుంటాయి. కర్ణాటకలో

6లో

## వ్యూహం మార్చిన తెలంగాణ కాంగ్రెస్

- అన్ని స్థానాలకు ఒకేసారి అభ్యర్థుల ప్రకటన

6లో



## విశాఖకు కార్యాలయాలు
# తరలింపు సాధ్యమేనా.?

- ప్రభుత్వ వ్యూహం ఏమిటి.?



**అమరావతి (ప్రశ్న న్యూస్)** దసరాకు విశాఖ నుంచి పరిపాలన చేస్తామని అందరూ సిద్ధమవ్వాలని ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కేబినెట్ భేటీలో మంత్రి వర్గ సహచరులకు చెప్పారు. అయితే ఈ విషయంపై అధికారికంగా మాత్రం ఐ అండ్ పీఆర్ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ స్పందించలేదు.

6లో

# ఎందుకింత నిర్లక్ష్యం

- విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారా.?
- గ్రూప్-1 పరీక్ష వాయిదాపై హైకోర్టులో విచారణ
- టీఎస్పీఎస్సీ బోర్డుపై ధర్మాసనం తీవ్ర ఆగ్రహం
- విద్యార్థుల జీవితాలతో ఆడుకుంటున్నారా అని నిలదీత

6లో



## చిన్న కాలనీ లో పెద్ద ఎత్తున గణపతి లడ్డు వేలం



హయత్ నగర్ (ప్రశ్న న్యూస్) అబ్దుల్లాపూర్ మెట్ మండలం, మునగనూర్ గ్రామం లో శ్రీ వెంకటాద్రి నగర్ కాలనీ వెలిసి కేవలం మూడు సంవత్సరాలు అయింది. ఈ కాలనీ లో మొదటి సంవత్సరం గణపతి లడ్డు ధర రూ. 36,000/-, రెండవ సంవత్సరం లడ్డు ధర రూ.1, 14, 500/- పలకగా, మూడవ సంవత్సరం అయిన ఈ సంవత్సరం పోటా పోటీతో రికార్డ్ స్థాయిలో రూ. 2,43,000/- ధర పలికింది. మునగనూర్ గ్రామములో ఈ సంవత్సరం లడ్డు ధర రికార్డు స్థాయి లో పలకడం విశేషం. ఇంత చిన్న కాలనీ లో అతి తక్కువ సమయం లో రికార్డు స్థాయిలో ఈ లడ్డు ని అదే కాలనీ నివాసి అయిన సుందర్ శరణప్ప దక్కించుకోవడం జరిగింది. ఇందులో ఈ మూడు సంవత్సరాలు ఒకే వ్యక్తి గణపతి లడ్డు ని దక్కించుకోవడం విశేషం.ఈ గణపతి ని కాలనీ వాసులు ఐదు రోజులు పూజ కార్యక్రమాలు నిర్వహించి, నిత్య అన్నదానం తో ఈ ఉత్సవాలు జరిపి నిమజ్జనం చేయడం జరిగింది.

## రైల్వే అండర్ బ్రిడ్జి వరదకు శాశ్వత పరిష్కారం

**లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద కల్వర్ట్ పనులు**

**జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలన**




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గంలో దాదాపు గడిచిన 9 ఏళ్లలో ఎంతో అభివృద్ధి చేశామని అసంపూర్తిగా ఉన్న పనులను కూడా త్రికరణ పూర్తి చేసే ప్రజలకు మెరుగైన వసతులు కల్పిస్తామన్నారు ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ. లింగంపల్లి రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద వరద ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా రూ. 4 కోట్ల అంచనావ్యయంతో చేపడుతున్న బాక్స్ కల్వర్ట్, వరద నీటి కాల్వ నిర్మాణం పనులను మంగళవారం జోనల్ కమిషనర్ శ్రీనివాస్ రెడ్డి, జిహెచ్ఎంసి అధికారులతో కలిసి ఎమ్మెల్యే గాంధీ పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కల్వర్ట్ పనులను త్వరితగతిన చేపట్టాలని,పనుల విషయంలో అలసత్వం ప్రదర్శించకూడదని, నాణ్యత ప్రమాణాలు పాటించి ఎక్కడ రాజీ పడకూడదని, పూర్తి చేయాలని,అధికారులకు తెలిపారు.కల్వర్ట్ నిర్మాణ%శీ% పై అధికారులకు సలహాలు, సూచనలు చేశారు.ఎన్నో ఏండ్ల సమస్యకు శాశ్వత పరిష్కారం దిశగా అడుగులు వేయడం జరుగుతుందని ఎంతో మంది ప్రయాణికులకు, వాహనదారులకు, సాంత్వన లభిస్తుందన్నారు. మాది మాటల ప్రభుత్వం కాదు చేతల ప్రభుత్వమని, సమస్యలకు పరిష్కారం చేసిచూపుతామన్నారు.వర్షం పడుతున్న ప్రతి సారి లింగంపల్లి అండర్ బ్రిడ్జి నీటితో నిండి పోవడం వలన పరిసర ప్రాంత ప్రజలకు,వాహన దారులకు, ప్రయాణికులకు తీవ్ర ఇబ్బందులు పడేవారని,ఈ సమస్యను పరిగణలోకి తీసుకుని శాశ్వత పరిష్కారం దిశగా అండర్ బ్రిడ్జి నుండి వరద నీటి కాల్వ బాక్స్ కల్వర్ట్ నిర్మాణం పనులు చేపడుతున్నామని, త్వరితగతిన పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకువస్తామని, ముంపు సమస్య మళ్ళీ పునరావృతం కాకుండా చర్యలు తీసుకుంటామన్నారు.ఈ కార్యక్రమంలో జిహెచ్ఎంసి అధికారులు ఈఈ శ్రీనివాస్, శ్రీకాంతిని,డీఈ దుర్గ ప్రసాద్, ఏఈ సునీల్,సంతోశ్ రెడ్డి,టౌన్ ప్లానింగ్ ఏసీపీ మెహ్రా,టీపిఎస్ రవీందర్, మాజీ కౌన్సిలర్ లక్ష్మీనారాయణ గౌడ్, చందానగర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు రఘునాథ్ రెడ్డి గారు,మాదాపూర్ డివిజన్ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు ప్రసాద్, పొడుగు రాంబాబు, కృష్ణ యాదవ్, నటరాజు, లింగం శ్రీనివాస్, రాజశేఖర్ రెడ్డి, రమణయ్య, నరేందర్ బల్లా, సందీప్ రెడ్డి,అవినాష్, కార్యకర్తలు, వార్డ్ మెంబర్లు, కాలనీ అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారంలో ముందుంటా

**-గోపనపల్లిలో నెలకొన్న విద్యుత్ సమస్యలపై**

**కార్పొరేటర్ గంగాధర్ రెడ్డి బస్తీబాట**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) స్థానిక సమస్యల పరిష్కారంలో ఎల్లప్పుడూ ముందుంటానని కార్పొరేటర్ వి.గంగాధర్ రెడ్డి అన్నారు.గచ్చిబౌలి డివిజన్ పరిధిలోని గోపనపల్లి లో నెలకొన్న విద్యుత్ సమస్యలపై ఆయన మంగళవారం విద్యుత్ శాఖ అధికారులతో కలిసి బస్తీబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గంగాధర్ రెడ్డి మాట్లాడుతూ గోపనపల్లి లో నెలకొన్న విద్యుత్ సమస్యలను ప్రజలు తన దృష్టికి తీసుకువచ్చారన్నారు.వాటి పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకొని ప్రజలకు ఇబ్బందులు లేకుండా పూర్తి చేయాలని విద్యుత్ శాఖ అధికారులు ఆదేశించారు.అవసరమైన ప్రాంతాల్లో విద్యుత్ స్థంబాల బదిలీ,కొత్త స్థంబాల ఏర్పాటు, ట్రాన్స్ఫార్మర్లు,వేలాడుతున్న విద్యుత్ తీగలను సరి చేసి, పురాతన విద్యుత్ స్తంభాలను పునరుద్ధరించాలని సూచించారు.

అవసరమున్న చోట ట్రాన్స్ ఫార్మర్ల చుట్టూ కంచె ఏర్పాటు చేసి,స్తంభాలు, వీధి దీపాలు ఏర్పాటు చేయాలన్నారు.గృహ వినియోగదారులకు విద్యుత్ సమస్యలు రాకుండా చూడాలన్నారు. అలాగే రోడ్డు మీద అడ్డంగా ఉన్న స్తంబాలను ప్రక్కకు జరిపి, వేలాడుతున్న కరెంటు తీగలను సరిచేయలని కోరారు.ఈ కార్యక్రమంలో ఎలక్ట్రికల్ ఏఈ వెంకట్ రామ్ రెడ్డి గిరిజన సీనియర్ నాయకులు, శేఖర్, రంగస్వామి, రమేష్, మధు, వెంకటేష్, శంకర్, శ్రీకాంత్, స్థానిక నేతలు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షలు

**ప్రజా సేవ చేస్తూ,ముందుకు దూసుకెళ్తున్న సందయ్య మెమోరియల్ ట్రస్ట్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) రోజుకు కొన్ని వందల మందికి ఉచిత వైద్యం అందిస్తూ ఎంతోమంది అభాగ్యుల జీవితాల్లో వెలుగులు నింపుతుందని సందయ్య మెమోరియల్ ట్రస్ట్ చైర్మన్ మాజీ ఎమ్మెల్యే ఎం.బిక్షపతి యాదవ్, సెక్రెటరీ రవికుమార్ యాదవ్ లు యాదవ్ అన్నారు. ప్రజసేవా అభివృద్ధి,సంక్షేమం చేసేది మేమే మమ్మల్ని ఆశీర్వదించండని ట్రస్ట్ సెక్రెటరీ రవికుమార్ యాదవ్ అన్నారు. పేదవాళ్ల జీవితాల్లో వెలుగులు చూడాలని,వారు కూడా ప్రపంచ అందాలని చూస్తూ ఆనందంగా జీవించాలనే సదుద్దేశంతో కంటి చూపు మందగించిన వారికోసం మంగళవారం కొండాపూర్ డివిజన్ అంజయ్య నగర్ కమ్యూనిటీ హాల్ లో ట్రస్ట్ చైర్మన్ బిక్షపతి యాదవ్ ట్రస్ట్ సెక్రటరీ రవికుమార్ యాదవ్, ల ఆధ్వర్యంలో ఉచిత కంటి పరీక్షల శిబిరాన్ని ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా ట్రస్ట్ యాజమాన్యం మాట్లాడుతూ ఎంతోమంది కంటి చూపు మందగించి సరిగ్గా చూడలేక అంధకార జీవితాన్ని గడుపుతున్న తరుణంలో తమ వంతు సహాయంగా సందయ్య మెమోరియల్ ట్రస్ట్ ద్వారా కంటి పరీక్షలు చేసి కంటి అద్దాలను అందజేసి వారి జీవితాల్లో కొత్త వెలుగులు నింపుతున్నామన్నారు. తాము అందిస్తున్న కంటి అద్దాలు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు ఆంజనేయులు సాగర్,రాధాకృష్ణ యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, చెన్నయ్య,సంతోష్ , ఆత్మారావు,వంశీ కుమార్, బన్సీలాల్,మున్నా యాదవ్,చందు,రేఖ,సరోజా రెడ్డి,మేరీ,సంతోష రెడ్డి,పద్మ ఆకుల నరసయ్య,తదితరులు పాల్గొన్నారు.

## సీఎం సహాయనిధి పేదలకు వరం

**-ప్రభుత్వ విప్,ఎమ్మెల్యే గాంధీ**




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్) పేదలకు వరం లాంటిదని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.నియోజకవర్గ పరిధిలోని ఎంఏ నగర్ కు చెందిన భవాని కి అత్యవసర వైద్య చికిత్స నిమిత్తం ముఖ్య మంత్రి సహాయ నిధికి దరఖాస్తు చేసుకొనగా మంజూరైన రూ.1.5 లక్షల ఆర్థిక సహాయానికి సంబంధించిన మంజూరి పత్రాలను మంగళవారం ఎమ్మెల్యే నివాసంలో బాధిత కుటుంబాలకు ఆయన అందజేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజాక్షేమమే ప్రభుత్వ లక్ష్యంగా తెలంగాణ ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. అనారోగ్యంకు గురై,ఆర్థిక స్థోమత లేక ఆసుపత్రిలో చికిత్స పొందిన నిరుపేదలకు,అభాగ్యులకు అండగా సీఎం సహాయ నిధి ఆర్థిక భరోసా నిస్తుందని తెలిపారు.వైద్య చికిత్సకి సహకారం అందించిన ముఖ్యమంత్రి కేసీఆర్, ఎమ్మెల్యే గాంధీలకు లబ్దిదారులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆల్విన్ కాలనీ డివిజన్ అధ్యక్షులు సమ్మారెడ్డి, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నాయినేని చంద్రకాంత్ రావు,బ్రిక్ శ్రీనివాస్,కోనేరు ప్రసాద్, కాశినాథ్ యాదవ్,గుమ్మడి శ్రీనివాస్,ఎల్లం నాయుడు,మల్లేష్, మున్నా,కరణ్ సింగ్, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

## గణపతి తత్వం ప్రతి మనిషికీ ఆదర్శం కావాలి

**- బండి రమేష్**



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) గణపతి తత్వం ప్రతి ఒక్కరికి ఆదర్శం కావాలని బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బండి రమేష్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ పరిధిలోని వివిధ ప్రాంతాల్లో ఏర్పాటు చేసిన వినాయక మండపాల నిర్వాహకుల ఆహ్వానం మేరకు ఆయా మండపాలలో వినాయకులను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ పండుగలను ప్రశాంత వాతావరణ జరుపుకొని, నిమజ్జన సమయంలో పలు జాగ్రత్తలు పాటించాలని, దాని చూడాల్సిన బాధ్యత మండప నిర్వహకులదేనన్నారు. కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు,కాలనీవాసులు పాల్గొన్నారు.

## ఐలమ్మ పోరాట స్ఫూర్తి తోనే తెలంగాణ రాష్ట్ర

**బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకర్**



మంథని( ప్రశ్నన్యూస్ )వీరనారి చాకలి ఐలమ్మ పోరాట స్ఫూర్తితోనే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని సాధించుకున్నామని బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధుకర్ అన్నారు ప్రజా ఆశీర్వాద పాదయాత్రలో భాగంగా మంగళవారం మల్హర్ మండలంలో కొనసాగిన పాదయాత్రలో భూపాలపల్లి జెడ్పి చైర్ పర్సన్ జక్కు శ్రీహర్షిని రాకేష్ తో కలిసి చాకలి ఐలమ్మ జయంతిని నిర్వహించారు తాడిచెర్లలోని చాకలి ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళు లర్పించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆనాడు అట్టడుగు వర్గాల కోసం ఆమె పోరాటం చేశారని కొనియాడారు ఆమె స్ఫూర్తితోనే మనందరం ముందడుగు వేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## ఇళ్ల స్థలాల కేటాయింపులో గోల్ మాల్

**: యెర్రా కామేష్**

**డబ్బులు ఇస్తేనే లిస్టుల్లో పేర్లు**

**వార్డ్ కౌన్సిలర్ ల చేతివాటంపై విచారణ జరపాలి**



కొత్తగూడెం సెప్టెంబర్ 26 (ప్రశ్న న్యూస్) కొత్తగూడెం పట్టణ పరిధిలో ఇళ్ళ స్థలాల పంపిణీలో జరిగిన అవకతవలపై విచారణ జరిపించాలని బహుజన్ సమాజ్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యెర్రా కామేష్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం పార్టీ శ్రేణులతో కలిసి నాగయ్య గడ్డలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం ఇళ్ళ స్థలాల పట్టాల పంపిణీలో పెద్దఎత్తున డబ్బులు చేతులు మారాయని స్థానిక కౌన్సిలర్లు ఒక్కొక్కరి వద్ద రూ.30 నుండి రూ.50 వేల వరకు వసూలు చేసి సొంత ఇల్లు ఉన్నవారికి, మున్సిపల్ లేని వారికి, పక్క జిల్లాలో ఉంటున్న వారికి, ఒక వార్డులో ఉంటున్న వారికి ఇంకో వార్డులో మంజూరు అయ్యేలా చేశారని ఆరోపించారు. ఇంటి పట్టాల కోసం జరగాల్సిన ఎంపిక ప్రక్రియ అలా కాకుండా స్థానిక ప్రజాప్రతినిధులు సూచించిన వారినే అర్హుల జాబితాలో ప్రకటించారని ఆరోపించారు. అధికారులు విచారణ జరిపి ఇళ్ళు లేని పేదలకు, ఎన్నో ఏళ్ళుగా కిరాయి ఇళ్ళలో నివాసం ఉండే నిరుపేదలకు న్యాయం చేయాలని, ఇంటి స్థలాల కోసం డబ్బులు వసూలు చేసిన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు, జిల్లా సహాయ కార్యదర్శి చెనిగారపు నిరంజన్ కుమార్, అసెంబ్లీ అధ్యక్షుడు నాగుల రవికుమార్, చుంచుపల్లి మండల అధ్యక్షుడు నాని, పట్టణ ప్రధాన కార్యదర్శి సిద్దంకి మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అధికారికంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



మంథని (ప్రశ్న న్యూస్) వీర నారీ చాకలి ఐలమ్మ జయంతి వేడుకలను మంథని రెవెన్యూ డివిజన్ కార్యాలయంలో అధికారికంగా మంగళవారం నిర్వహించారు. మంథని ఆర్డీవో హనుమ నాయక్ చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు చాకలి ఐలమ్మ 128వ జయంతి వేడుకలను అధికారకంగా తాము నిర్వహించడం పట్ల ఆర్డీవో హనుమ నాయక్ హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో డీఏఓ తూము రవీందర్,రెవెన్యూ ఉద్యోగులు పాల్గొన్నారు.

## మహిళల స్వయం ఉపాధి కల్పనే ప్రభుత్వ ధ్యేయం

**-మహిళలు ఆర్థికంగా ఎదిగేందుకు ప్రభుత్వం కృషి**

**-సీఎం కేసీఆర్ మహిళల పక్షపాతి**

**-మొదటి విడతలో ఉచితంగా 100 మంది లబ్దిదారులకు కుట్టు మిషన్ల పంపిణీ**

**-ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే గాంధీ**




శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) మహిళల స్వాలంబన,ఆర్థిక పురోగతికి ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే అరికెపూడి గాంధీ అన్నారు.మంగళవారం మియాపూర్ లోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, మైనారిటీ ఫైనాన్స్ కార్పొరేషన్ సంస్థ ద్వారా 100 మంది మైనారిటీ మహిళలకు కుట్టు మిషన్ల ను కార్పొరేటర్లు ఉప్పలపాటి శ్రీకాంత్,రాగం నాగేందర్ యాదవ్,నార్నె శ్రీనివాస రావు,మంజుల రఘునాథ్ రెడ్డి,జిల్లా మైనారిటీ వెల్ఫేర్ ఆఫీసర్ నవీన్ కుమార్ రెడ్డి,సూపరిండెంట్ ప్రవీణ్ కుమార్ లతో కలిసి లబ్దిదారులకు ఎమ్మెల్యే గాంధీ అందజేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మైనార్టీ మహిళలకు ఉచితంగా100 మందికి కుట్టు మిషన్లు అందచేయడం చాలా సంతోషకరమని తెలిపారు,నేడు పేద మహిళల జీవితాలలో వెలుగులు నింపిన రోజని,మహిళలు ఆర్థికంగా ఎదగడానికి గొప్ప అవకాశంను ప్రభుత్వం కలిపించిందని, దీన్ని ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.మహిళలు తమ స్వంత కాళ్ళ పై నిలబడి కుటుంబ పోషణకు చేదోడు వాదోడుగా ఉండేందుకు ఇది ఒక గొప్ప అవకాశం అన్నారు. మహిళలు ఆర్థికంగా ఎదగడానికి ఈ కుట్టు మిషన్లు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. మహిళలను అన్ని రంగాల్లో ముందు నిలిచేలా చేయడమే ఈ ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ,తదితరులు పాల్గొన్నారు.

## తప్పులుంటే మా దృష్టికి తీసుకురండిఎమ్మార్వో



ధర్పల్లి(ప్రశ్న న్యూస్)నిజామాబాద్ జిల్లా ధర్పల్లి మండల కేంద్రంలో ఓటర్లకు రెండు ఓటరు జాబితాలో రెండు చోట్ల రావడం చచ్చిన వారి ఓట్లు తొలగించక పోవడం పాత వాటిని ఉంచడం(బి.ఎల్.ఓ) లు సరిగా పనిచేయలేక పోవడం వల్ల ఇలా తయారయిందని (ఎమ్మార్వో) అన్నారు.ఎవరికైనా ఓటర్ లిస్టులో తప్పులు కనిపిస్తే ఫోటో ఒకటి పేరు ఒకటి, అసలే ఓటర్ రానివారు 18 సంవత్సరాలు నిండిన వారు ఉంటే దగ్గర్లో గల మీసేవ కేంద్రానికి వెళ్లి అప్లై చేసుకుంటే సరిపోతుంది ఎవ్వరు కూడా ఆందోళన చెందవద్దు ప్రతి ఒక్కరికి ఓటు హక్కు కల్పించి ఓటు వేయించి తమకు నచ్చిన నేతను గెలిపించుకుంది మేము మీకు సహకరిస్తాము అందుకే ఈ ఓటు హక్కు అనేది ఉంది కాబట్టి ఎవరు కూడా ఓటు వేయకుండా ఇంట్లో కూర్చోవద్దు ఓటర్ ఐడి లో ఏమైనా తప్పులుంటే మా దృష్టికి తీసుకురండి వాటిని తొలగించి కొత్తగా వచ్చేలాగా చేస్తాము అని ధర్పల్లి ఎమ్మార్వో అన్నారు.

# మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడే మహిళా సాధికారత సాధ్యమవుతుంది

- కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్
- కుట్టు మెషిన్ లను పంపిణీ చేసిన శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్
- ఇంట్లోనే మహిళలకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వం కృషి



శేరిలింగంపల్లి (ప్రశ్న న్యూస్) శేరిలింగంపల్లి నియోజకవర్గంలోని ముస్లిం మైనారిటీలకు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో తెలంగాణ రాష్ట్ర మైనారిటీస్ ఫైనాన్స్ కార్పొరేషన్ ద్వారా నియోజకవర్గంలోని అర్హులైన పేద ముస్లిం మైనారిటీలకు ప్రభుత్వ విప్ గాంధీ, తదితర డివిజన్



కార్పొరేటర్లు, సీనియర్ నాయకులతో కలిసి కుట్టు మిషన్లను పంపిణీ చేసిన కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇంట్లోనే మహిళలకు ఉపాధి కల్పించేలా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. ఇళ్లలోనే ఉంటూ కుట్టు మిషన్ ద్వారా మహిళలు ఆదాయం ఆర్జించే విధంగా పనిచేయాలన్నారు. దీంతో ఆర్థిక స్వావలంబన సాధ్యమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో తదితర డివిజన్ ల కార్పొరేటర్లు, సీనియర్ నాయకులు, ముస్లిం మైనారిటీ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# జై గణేశా కుర్మ యూత్ గణేష్ మండలి



ధర్పల్లి(ప్రశ్నన్యూస్) నిజాంబాద్ జిల్లా ధర్పల్లి మండల్ కుర్మ యూత్, కుర్మ సంఘం ఆధ్వర్యంలో అన్న సత్రం నిర్వహించారు. వినాయక చవితి సందర్భంగా వినాయక విగ్రహాన్ని ప్రతిష్టించి ప్రతిరోజు పూజలు నిర్వహిస్తూ మహా యజ్ఞం నిర్వహించి అన్న ప్రసాదాలు పూజా తర్వాత పంచి పెట్టి అన్న సత్రం నిర్వహించి తాము కోరుకున్న కోరికలన్నీ తీర్చాలని ధర్పల్లి ప్రజలు సుఖ సంతోషాలతో అష్ట ఐశ్వర్యాలతో ఉండాలని కోరుకుంటున్నామని. జిర్ర మహిపాల్ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కుర్మ గణేష్ ఉత్సవ కమిటీ అధ్యక్షులు గణేష్, నరేష్, జిర్ర మహిపాల్, సురేష్ యాదవ్, రాజు, రంజిత్, రాహుల్ రాజేశ్వర్, వెంకట్రావ్, గంగాధర్, లోకేష్, రోహిత్, మంజు, కన్నా తదితరులు పాల్గొన్నారు.

# వెల్మ కన్న గ్రామం లో చాకలి ఐలమ్మ విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొన్న నర్సాపూర్ ఎమ్మెల్యే మదన్ రెడ్డి



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్ )మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం వెలమకన్న గ్రామంలో చాకలి ఐలమ్మ 128 జయంతి సందర్భంగా విగ్రహా ఆవిష్కరణ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా నర్సాపూర్ శాసనసభ్యుడు మదన్ రెడ్డి హాజరయ్యారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మదన్ రెడ్డి మాట్లాడుతూ వీరనారి వీరవనిత చాకలి ఐలమ్మ భూమికోసం భుక్తి కోసం వెట్టి చాకిరి విముక్తి కోసం పోరాడి తెలంగాణ తెగువ ప్రపంచానికి చాటి చెప్పి మహిళ లోకానికి స్ఫూర్తినిచ్చిన వీరనారి వీరవనిత చాకలి ఐలమ్మ అని చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో విగ్రహ దాత కుమ్మరి సతీష్, సత్య గ్రూప్ ఆఫ్ బిల్డర్స్ %డ% ఇన్ఫ్ర డెవలేపర్స్ సీఈఓ . గ్రామ సర్పంచ్ కాజీపేట రాజేందర్, వైస్ ఎంపీపీ బొడ్ల నవీన్ గుప్తా, రజక సంఘం గ్రామ అధ్యక్షుడు చాకలి మల్లేశం, సంఘ సభ్యులు, గ్రామ పెద్దలు, అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు, కాయిత లక్ష్మణ్ ముదిరాజ్, బిఆర్ఎస్ కార్యకర్తలు, చంద్రం కృష్ణ గౌడ్, చిన్నంరెడ్డి, మన్సూర్, కౌడిపల్లి మండల రజక సంఘం అధ్యక్షులు సకలి రాములు, కుకట్లపల్లి సర్పంచ్ కాంతారావు, కొట్టాల సర్పంచ్ నరహరి, సదాశివపల్లి సర్పంచ్ నర్సింగ్ రావు, గ్రామస్తులు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగ పదవిలో ఉంటూ రాజకీయ విమర్శలా.?

**గవర్నర్ చర్య సమాఖ్య స్ఫూర్తికి విరుద్ధం**

**బలహీన వర్గాలను అణిచివేసే కుట్ర సహించం**

**ప్రజా ప్రయోజనాల బిల్లులను వ్యతిరేకించడం**

**గవర్నర్ వ్యవస్థకే కళంకం**

**కుర్ర సత్యనారాయణ, దాసోజు శ్రవణ్ కుమార్ ల అభ్యర్థిత్వాలను గవర్నర్ తిరస్కరించడం పై**

**ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి ఫైర్**

పటాన్ చెరు (ప్రశ్న న్యూస్) రాజ్యాంగబద్ధమైన పదవిలో ఉంటూ రాజకీయ విమర్శలు చేస్తూ, అధికార బిజెపి పార్టీ ప్రతినిధిగా గవర్నర్ తమిళి సైవ్యవహరించడం సిగ్గుచేటని పటాన్ చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి విమర్శించారు. మంగళవారం పటాన్ చెరు పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూముఖ్యమంత్రి కేసీఆర్ నాయకత్వంలోని రాష్ట్ర కేబినెట్ సుదీర్ఘ సమావేశం ఏర్పాటు చేసి అందరి అభిప్రాయాలతో బడుగు బలహీన వర్గాలకు చెందిన మాజీ ఎమ్మెల్యే, ఎరుకల సామాజిక వర్గానికి చెందిన ప్రముఖ సంఘ సేవకులు మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ, సీనియర్ నాయకులు దాసోజు శ్రవణ్ కుమార్ లను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థులుగా ప్రభుత్వం నామినేట్ చేస్తే దురహంకారంతో బలహీన వర్గాలను అణిచివేయాలన్నా కుట్రతో వారి అభ్యర్థిత్వాలను తిరస్కరించడం గవర్నర్ ఏకపక్ష నిర్ణయాలకు అద్దం పడుతోందని విమర్శించారు. బిఆర్ఎస్ పార్టీలో పనిచేస్తున్నారన్న కారణంతో అభ్యర్థిత్వాలను తిరస్కరిస్తే ఒక రాజకీయ పార్టీకి అధ్యక్షురాలిగా పని చేసిన వ్యక్తి గవర్నర్గా నియమించడం సమంజసమా అని ప్రశ్నించారు. తమిళిసై గవర్నర్లా కాకుండా బీజేపీ ప్రతినిధిలా వ్యవహరిస్తున్నారని ఘాటుగా విమర్శించారు. కేబినెట్ ఆమోదించిన ఎమ్మెల్సీ అభ్యర్థిత్వాలను గవర్నర్ ఎలా తిరస్కరిస్తారని ప్రశ్నించారు. తమిళిసై మొదటి నుంచి తెలంగాణ ప్రగతికి వ్యతిరేకంగా పని చేస్తున్నారన్న ఆయన, ఇప్పటికే పలు కీలక బిల్లులు గవర్నర్ తమిళిసై పెండింగ్‌లో పెట్టారని మండిపడ్డారు. గవర్నర్ తమిళిసై ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తున్నారు. సుబ్రహ్మణ్య స్వామిని రాజ్యసభకు ఎలా నామినేట్ చేశారో గవర్నర్ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సర్కారియా కమిషన్ ప్రకారం గవర్నర్ పదవిలో తమిళిసై ఉండకూడదని, ఇపుడు ఎలా ఉన్నారో చెప్పాలని ప్రశ్నించారు. బీజేపీ నేత గులాం అలీని రాష్ట్రపతి కోటాలో రాజ్యసభకు పంపలేదా.? మహేశ్ జఠ్మలానీ, సోనాల్ మాన్‌సింగ్, రాకేశ్ సిన్హా కమలం పార్టీలో పని చేయలేదా.? ఉత్తరప్రదేశ్ లో బీజేపీ నేతలను గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలుగా నియమించారని, బీజేపీ పాలిత రాష్ట్రాల్లో ఒక విధానం వారితో కలిసిలేని రాష్ట్రాల్లో మరో విధానమా.? అంటూ ప్రశ్నాస్త్రాలు సంధించారు. కేంద్రానికి ఒక నీతి, బీజేపీయేతర రాష్ట్రాలకు మరో నీతి ఉంటుందా.? తెలంగాణ విషయంలో



గవర్నర్ వైఖరిలో ఎలాంటి మార్పు లేదని, గవర్నర్ కక్ష పూరితంగా వ్యవహరించడం సరికాదని హెచ్చరించారు. సంగారెడ్డి మాజీ ఎమ్మెల్యే కుర్ర సత్యనారాయణ 40 సంవత్సరాలుగా ప్రజా జీవితంలో ఉంటూ, ఒకసారి ఎమ్మెల్యేగా, కార్మిక నాయకుడిగా, ఇరుకుల సామాజిక వర్గం ప్రతినిధిగా, మెట్రో రైల్ సాధన సమితి అధ్యక్షుడిగా పనిచేసి బడుగు బలహీన వర్గాలకు ప్రతినిధిగా పనిచేస్తూ సాధారణ జీవితం గడుపుతున్న వ్యక్తి అని కొనియాడారు. 40 ఏళ్ల రాజకీయ జీవితంలో వివాదాలకు తావు లేకుండా, అవినీతికి తావివ్వకుండా పూర్తి పారదర్శకతతో పనిచేసిన నాయకుడు కుర్ర సత్యనారాయణ అని అన్నారు. సీఎం కేసీఆర్ దూర దృష్టితో ఎరుకల సామాజిక వర్గానికి చెందిన కుర్ర సత్యనారాయణను ఎమ్మెల్సీ అభ్యర్థిత్వానికి నామినేట్ చేయడం జరిగిందని గుర్తు చేశారు. గవర్నర్ తమిళసై మరోమారు పునరాలోచించి అభ్యర్థిత్వలను ఆమోదించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

# మున్సిపల్ వర్కర్స్ సమస్యల పై అక్టోబర్ 8 నుంచి సమ్మెబాట

**ఆంధ్రప్రదేశ్ లో అమలైన మున్సిపల్ వేతనాలు**

**తెలంగాణలో 21వేయి వేతనం పెంచలి**

**సిఐటియు ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం**

**సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు.**



మెదక్ ప్రతినిధి( ప్రశ్న న్యూస్) తెలంగాణ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ సిఐటియు యూనియన్ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు మున్సిపల్ వర్కర్స్ సమస్యల పరిష్కరించాలని నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగిందనీ ఈ విషయమై సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కడారి నాగరాజు మాట్లాడుతూ. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మున్సిపల్ కార్మికులను వెంటనే పర్మినెంట్ చేయాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం లో మున్సిపల్ కార్మికులకు 21-000 వేల రూ వేతనం ఇస్తున్నట్టుగా తెలంగాణలో ఇవ్వాలని మొదటి ప్రాధాన్యతనిచ్చి ఇండ్లు ఇళ్ళ స్థలాలు డబుల్ బెడ్ రూములు ఇండ్లు కేటాయించాలని కార్మికులందరికీ ఈఎస్ఐ పిఎఫ్ కార్డులను అందించాలని ఆదివారం రోజు పండుగ సెలవులలో వారికి 8 గంటల పని దినాన్ని కేటాయించాలని ఆయన డిమాండ్ చేశారు. అక్టోబర్ 8 వరకు సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె బాట పడతామని 13 డిమాండ్లతో మున్సిపల్ కార్మికులతో పోరాటాలు ఉధృతం చేస్తామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జిల్లా అధ్యక్షులు పుష్ప, మున్సిపల్ అధ్యక్షులు రాములు, అశోక్, లచయ్య, అనిత, పోచయ్య తదితరులు పాల్గొన్నారు.

# వీర వనిత చాకలి ఐలమ్మ పోరాటం స్ఫూర్తిదాయకం



జగిత్యాల(ప్రశ్న న్యూస్ )చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా ఐలమ్మ విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించిన పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి. తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని పురస్కరించుకొని జగిత్యాల పట్టణంలోని చింతకుంటలో చాకలి ఐలమ్మ విగ్రహానికి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. తెలంగాణ వీర వనిత చాకలి ఐలమ్మ జయంతిని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా నిర్వహించడం హర్షనీయం. భూస్వాముల అరాచకాలను ఎదిరించి తాడిత, పీడిత వర్గాలకు అండగా నిలిచేలా పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ. నైజాం రాజ్యంలో అరాచకాలను, భూస్వాముల దోపిడీని ఎదిరించడానికి సాగిన రైతాంగ పోరాటంలో చాకలి ఐలమ్మ పోరాటం చిరస్మరణీయం. చాకలి ఐలమ్మ మహిళలందరికీ ఆదర్శమనీ ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అన్నారు.

# ఉద్యమకారులకు సుముచిత గౌరవం

**శాసనసభ్యుడు డాక్టర్ సంజయ్ కుమార్**



జగిత్యాల(ప్రశ్న న్యూస్) చాకలి ఐలమ్మ జయంతి సందర్భంగా జగిత్యాల చింతకుంట వద్ద చాకలి ఐలమ్మ విగ్రహానికి జగిత్యాల శాసన సభ్యుడు డాక్టర్ సంజయ్ కుమార్ పూలమాలవేసి ఘన నివాళు లు అర్పించారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలో అదనపు కలెక్టర్ బి ఎస్ లతతో కలిసి చాకలి ఐలమ్మ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు.

# కొల్చారం మండల వ్యాప్తంగా మత్స్యకారులకు చేప పిల్లలను పంపిణీ చేసిన..!!

**ఎంపీపీ మంజుల కాశీనాథ్**



మెదక్ ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) కొల్చారం మండల వ్యాప్తంగా 15 గ్రామ పంచాయతీల సంబంధించిన మత్స్యకారులకు మెదక్ డివిజన్ మత్స్యశాఖ అసిస్టెంట్ డైరెక్టర్ రజినితో కలిసి మంగళవారం నాడు కొల్చారం మండల కేంద్రంలో కొల్చారం ఎంపీపీ మంజుల కాశీనాథ్ చేప పిల్లలు పంపిణీ చేశారు ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడి నుండి మత్స్యకారులకు మంచి రోజులు వచ్చాయని వారు తెలిపారు మత్స్యకారులకు ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు ఈ పథకాన్ని ప్రవేశ పెట్టడం ద్వారా మత్స్యకారులకు జీవన ఉపాధికి ఇదొక చక్కటి పథకం అని ఎంపీపీ మంజుల కాశీనాథ్ తెలిపారు రాబోయే రోజుల్లో తెలంగాణ ప్రభుత్వం మరెన్నో సంక్షేమ పథకాలను మత్స్యకారులకు సబ్సిడీ కింద సంక్షేమ పథకాలను ప్రవేశపెడుతుందని తెలంగాణ ప్రభుత్వం వివిధ కుల వృత్తులను ప్రోత్సహిస్తున్న ఏకైక ప్రభుత్వం తెలంగాణ ప్రభుత్వం అని కొల్చారం ఎంపీపీ మంజుల కాశీనాథ్ తెలిపారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ సీనియర్ నాయకులు కరెంట్ రాజా గౌడ్ , కృష్ణ, పంచాయతి సెక్రటరీ అంజయ్య , జూనియర్ అసిస్టెంట్ రాకేష్, వివిధ గ్రామాల మత్స్యకారులు దుర్గయ్య, ఉషయ్య , తదితరులు పాల్గొన్నారు.

# సమాన పనికి సమాన వేతనం చెల్లించాలి

**ప్రభుత్వం అంగన్వాడీ యూనియన్లతో చర్చించాలి**



జగిత్యాల(ప్రశ్న న్యూస్)తమ డిమాండ్ల సాధన కోసం సమ్మె చేస్తున్న అంగన్వాడీలపై ప్రభుత్వం నిర్లక్ష్యాన్నీ వీడి యూనియన్లతో చర్చించి సమనపనికి సమాన వేతనం చెల్లించాలని సిఐటియు జిల్లా కో కన్వీనర్ ముదుగం రాజలింగం డిమాండ్ చేశారు. మంగళవారం కలెక్టరేట్ ఎదుట 16వ రోజు సమ్మె చేస్తున్న అంగన్వాడీ ఉద్యోగులకు మద్దతు ప్రకటించారు. అనంతరం బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రాజలింగం మాట్లాడుతూ తమ డిమాండ్ల సాధన కోసం అంగన్వాడీల సమ్మె నేటికి 16 వ రోజుకు చేరిందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే యూనియన్ నాయకులతో చర్చించాలని సమస్యను పరిష్కరించాలని రాజలింగం కోరారు. కనీస వేతనం 26 వేలు ఇస్తూ ఉద్యోగ భద్రత కల్పించాలని కోరారు. సుప్రీంకోర్టు తీర్పు ప్రకారం సమాన పనికి సమాన వేతనం చెల్లించాలని కోరారు. అంగన్వాడీల సమ్మెకు బీఎస్పీ నాయకులు సంఘీభావం ప్రకటించారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు ఉన్నారు.

# మహాదేవ సేన అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

**అత్యధిక భక్తులు హాజరు**



జగిత్యాల (ప్రశ్న న్యూస్)జగిత్యాల పట్టణంలో మహదేవ్ సేన యూత్ అధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్,స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం యూత్ సభ్యులు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ ను సాల్వాతో సత్కరించారు. భారి ఎత్తున హాజరైన మహిళలు,భక్తులు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా వందలాది భక్తులు హాజరయ్యారు. ఈ కార్యక్రమంలో మహాదేవ సేన యూత్ సభ్యులు, మరియు ఒకటవ వార్డ్ కౌన్సిలర్ కూసరి అనిల్ కుమార్, కూసరి రెడ్డి, పురాణం గంగారం,కూసరి రవి, కల్లెడ ప్రసాద్, గొర్రె రాజు, తాండ్ర సుధీర్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# వర్మ బాయ్స్ యూత్ ఆధ్వర్యంలో అన్నదానం

**అన్నదాన కార్యక్రమంలో**
**పాల్గొన్న ఎమ్మెల్యే జడ్పీ చైర్పర్సన్**
**అత్యధిక భక్తులు హాజరు**







జగిత్యాల (ప్రశ్న న్యూస్)జగిత్యాల పట్టణంలో వర్మ బాయ్స్ యూత్ అధ్వర్యంలో ప్రతి సంవత్సరం నిర్వహిస్తున్న వినాయక నవరాత్రి వేడుకల్లో భాగంగా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్, జడ్పీ చైర్ పర్సన్ దావా వసంత సురేష్, స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వినాయకా విఘ్నాలు తొలగించు అని స్వామి వారిని వేడుకున్నారు.అనంతరం యూత్ సభ్యులు వారిని సాల్వతో సత్కరించారు. భారి ఎత్తున హాజరైన మహిళలు,భక్తులు అనంతరం అన్నదాన కార్యక్రమం నిర్వహించగా వందలాది భక్తులు హాజరయ్యారు.ఈ కార్యక్రమంలో వర్మ బాయ్స్ యూత్ సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కరా కేసీఆర్ మనసు్స మార్చు

**అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం సమర్పన**
**పదహారవ రోజుకు చేరుకున్న రిలే నిరాహారదీక్షలు**
**ప్రభుత్వం స్పందించాలని విజ్ఞప్తి**



రాయికల్( ప్రశ్న న్యూస్) అంగన్వాడీలను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ జాయింట్ యాక్షన్ కమిటీ సిఐటియు ఆధ్వర్యంలో రాయికల్ పట్టణంలోని తహసిల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న రిలే నిరాహారదీక్షలు పదహారవ రోజు కు చేరుకుంది అంబేద్కరా కేసీఆర్ సార్ మనస్సు మార్చు అంటూ వెడుతూ వినతి పత్రం సమర్పించారు ప్రభుత్వం ఎంత వేడుకున్నా స్పందించని ప్రభుత్వ తీరుకు నిరసనగా నినాదాలు చేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర తెలంగాణ మమ్మల్ని పట్టించుకోవడం లేదన్నారు మేము మీ తెలంగాణ ఆడబిడ్డ లం మమ్మల్ని భాద పెట్టకుండా మా సమస్యలను పరిష్కరించండి ప్లీజ్ అంటూ అవేదన వ్యక్తం చేశారు అంగన్వాడీ ఉద్యోగులను సుప్రీంకోర్టు ఆదేశాలను సారం పర్మినెంట్ చేసి ప్రభుత్వ ఉద్యోగిగా గుర్తించాలి గ్రాడ్యువిటి చెల్లించి కనీసం నెలకు జీతం 26 వేలు ఇవ్వాలని,ఐసిడిఎస్ నిధులు పెంచాలని డిమాండ్ చేశారు. అంగన్వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ 10 లక్షలు,హెల్పరులకు 5 లక్షలు ఇవ్వాలన్నారు. 60 సంవత్సరాలు దాటిన అంగన్వాడీ ఉద్యోగులు వాలంటరీ రిటైర్మెంట్ కోరితే బెనిఫిట్స్ కల్పించాలని కోరారు. ప్రమాద భీమా సౌకర్యం 5 లక్షలు చెల్లించాలన్నారు. పదవీ విరమణ పొందిన ఉద్యోగులకు పెన్షన్ సౌకర్యం కల్పించాలన్నారు. గ్రామంలో ఓటర్లు సర్వే బాత్రూం సర్వే ల పేర్ల తో మీటింగులు పెడుతూ ఇతర పనులకు అంగన్వాడీలను పరిమితం చేస్తూ,విద్యార్థులకు చదువు చెప్పే సమయంలో ఇవ్వకుండా చూస్తున్నారని,ఒకవేళ విద్యార్థుల హాజరు శాతం తగ్గితే విద్యార్థులు ఎందుకు రావడం లేదంటూ తీవ్రమైన ఒత్తిడి తీసుకొస్తున్నారని,ఆన్లైన్ మాధ్యమాలలో సమాచారాన్ని పొందుపరచుట కష్టంగా మారిందని వెబ్సైట్ లు పనితీరు సక్రమంగా లేకపోవడంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నామనికనీసం ప్రభుత్వం టి ఎ.డిఎ లు కూడా ఇవ్వడం లేదని అవేదన వ్యక్తం చేశారు ప్రభుత్వ గుర్తించక,అన్యాయంగా అంగన్ వాడి కేంద్రాల తాళాలు పగలగొట్టి ఇతరులకు భాధ్యతలు అప్పగించడంతో మనోవేదకు గురు అవుతున్నామని ప్రభుత్వాలు మా సమస్యల పట్ల తక్షణ పరిష్కారం చూపాలని విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో అంగన్వాడి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మైహెూం బుజాలో స్టూడెంట్ సూసైడ్ షాక్లో కాలనీ





కంటోన్మెంట్ (ప్రశ్న న్యూస్) హైదరాబాద్లో రాయదుర్గం లో ఉన్న మైహెూం బుజా అపార్ట్మెంట్ ఖరీదైన (సంపన్న వర్గాలు ఉండే బహుళత్తుస్థుల మేడలు) వ్యక్తులు నివసించే చోటు.ఈ మైహెూం బుజా అపార్ట్మెంట్ లో ప్రతి కుటుంబం రాష్ట్రంలో, దేశంలో, అంతర్జాతీయ స్థాయిలో వ్యాపారాలు నిర్వహించే సంపన్న వర్గాలకు చెందిన వ్యక్తులు.ఇక వీరి పిల్లల విషయంలోకి వస్తే వారి పసిప్రాయం నుంచే ఖరీదైన వస్తువులతో ఆనందమైన జీవితాన్ని గడుపుతూ,విద్య అభ్యాసం కూడా సమాజంలోపేరు మోసిన స్కూల్స్ ఏవైనా ఉన్నాయా అంటే ఒకటి రెండు తప్ప మరేమీ ఉండవు.అలాపేరు మోసిన స్కూల్ ఓక్రిడ్జ్ స్కూల్.ఇంత సంపన్న వర్గాల కుటుంబాలకు చెందిన పిల్లల నడవడిక పట్టించుకోవాల్సిన తల్లిదండ్రులు వ్యాపారంలో తలమునకలై ఉంటుంటారు.పాశ్చాత్య దేశాల్లోనే కాదు,సంపాదనే ధ్యేయంగా వ్యాపాలావాదేవీలు నిర్వహిస్తున్నారు. మనదేశంలో కూడా బడాబాబులు. ఈ నేపథ్యంలో మొన్న రాత్రి ఏడున్నర గంటలకు రాయదుర్గం పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న మైహెూం బుజా అపార్ట్మెంట్ లో హెచ్ బ్లాక్ లో నివాసం ఉంటున్న సురేష్ కుమార్ రెడ్డి భార్య తమ కుమారుడు కన్పియడంలేదంటూ రాత్రి "2"గంటల సమయంలో పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి హుటాహుటిన చేరుకున్నారు. కన్పియకుండాపోయిన కుమారుడు వివరాలు ఫిర్యాదు చేసిన తల్లిని అడిగి తెలుసుకున్నారు. ఆ స్టేట్ మెంట్ ఆధారంగా మైహెూం బుజాలో ఉన్న అన్ని బ్లాగులకు చెందిన సీసీ కెమెరాలు పరిశీలించగా మూడవ గేటు ఎంట్రన్స్ లోని జే బ్లాక్ డక్ ఏరియా లో విద్యార్థి బాడీ పడి ఉండడం గమనించారు. సురేష్ కుమార్ రెడ్డి తనయుడు రేయాన్స్ రెడ్డి మృత దేహాన్ని పోలీసులు కనిపెట్టారు.వేంటనే సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం హాస్పిటల్ కి తరలించారు రాయదుర్గం పోలీసులు .అలాగే కేసు నమోదు చేసుకుని దర్యాప్తు మొదలెట్టారు.అసలు రేయాన్స్ రెడ్డి ఆత్మహత్య చేసుకోవాల్సిన అవసరం ఏమై ఉంటుందనే కోణంలో మాదాపూర్ ఏసిపి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో ఇన్వెస్టిగేషన్ మొదలెట్టారు. రేయాన్స్ రెడ్డి 25/9/23 రాత్రి7:30 గంటలకు ఆత్మహత్య చేసుకున్నట్లు సమాచారం. అదిగాక జే బ్లాక్ "34"లో ఫ్లోర్నుంచి దూకి ఆత్మహత్య కు పాల్పడ్డాడు.రేయాన్స్ రెడ్డి చనిపోతూ తల్లికి వ్యక్తిగత కార ణాలవల్ల చనిపోతున్నట్ల మెసేజ్ ద్వారా సమాచారం అందించారు.అసలు రేయాన్స్ రెడ్డి వయస్సు "14"సంవత్సరాలు అతను ఓక్రిడ్జ్ హై స్కూల్ లో పదవ తరగతి చదువుతున్నాడు. సహ విద్యార్థులను ఆరా తీస్తే అతనికి ఎలాంటి చేడు అలవాట్లు లేవని, అందరితో కలుపుకొతనం కల్గిన వ్యక్తి అంటూ సమాధానం ఇచ్చారు.రేయాన్స్ రెడ్డి తల్లి ని విచారించి గా చాలా మంచి వాడు, ఎలాంటి దురలవాట్లు లేవు,అలాగే ఆన్ లైన్ గేమ్స్ ఎప్పుడు ఆడిన దాఖలాలు లేవు.మరేమి మానసిక ఒత్తిడిలేదని పేర్కొన్నారు.మాదాపూర్ఏసిపి శ్రీనివాస్ రెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చనిపోయిన రేయాన్స్ రెడ్డి కిఎటువంటి చేడు అలవాట్లు, ఆన్ లైన్ గేమ్స్ అలవాటు లేదని, అలాని అతనికి ఎలాంటి మానసిక రుగ్మతలుకూడా లేవన్నారు.అలాగే రేయాన్స్ రెడ్డి తండ్రి సురేష్ కుమార్ రెడ్డి బొంబాయి లో ఫైనాన్షియల్ కంపెనీ లో సలహాదారులు గా పని చేస్తున్నారు అతను ఆంధ్రప్రదేశ్ నెల్లూరు జిల్లాకు చెందిన వారు.ఈ కేసును మరింత లోతుగా అధ్యయనం చేయాలి. రేయాన్స్ రెడ్డి వ్యక్తి గత కారణాలు వల్లనే ఆత్మహత్య చేసుకున్నట్లు తెల్సుతుంది.మరింత పరిశోధన చేసి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలనిమాదాపూర్ ఏసిపి శ్రీనివాస్ రెడ్డి వెల్లడించారు.

# గణేష్ నవరాత్రుల్లో అన్నప్రసాధ వితరణ

భడంగ్ పేట్ (ప్రశ్న న్యూస్) వినాయక నవరాత్రులో భాగంగా బొజ్జ గణపయ్య పూజలను ముగించుకొని గంగమ్మ ఒడి చేరే సమయం ఉపక్రమిస్తున్న వేల అన్నప్రసాధ వితరణ కార్యక్రమాలు ఉపందుకుంటున్నాయి. గత తోమ్మిది రోజులుగా వీధులలోఎంతో సందడి నెలకొనగా మరి కొద్ది రోజులలో కొలవుదీరిన వినాయకులు నిమజ్జనానికి బయలుదేరేందుకు సిద్దమవుచున్నారు. దీనిలో భాగంగా భడంగ్ పేట్ పరిధిలోని శ్రీసాయి బాలాజీ హెూమ్స్ పేస్ 2, రోడ్ నంబర్ 1లో స్వామి వివేకానందా యూత్ అసోసియేషన్ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో ఘనంగా గణపయ్య పూజలను భక్తి శ్రద్దలతో నిర్వహిస్తున్నారు. ఈనేపద్యంలోనేటితో 9వ రోజు



పూజలను పూర్తి చేసుకోగా అసోసియేషన్ ఆద్వర్యంలో అన్నప్రసాద వితరణ కార్యక్రమం నిర్వహించారు.



ఈ కార్యక్రమంలో కాలనీ ప్రజలు భారీగా హజరై పూజ కార్యక్రమాలలో పాల్గోని స్వామివారి తీర్థప్రసాధాలు, అన్న ప్రసాధాన్ని స్వీకరించారు. ఈ కార్యక్రమంలో పవన్, రాజ్ కుమార్, మెహర్ నాత్, ఉదయ్ కుమార్, మనోహర్ రామేశ్వర్ రెడ్డి, నారాయణరెడ్డి, శ్రీహరి, లక్ష్మినారాయణ, రాములు, ప్రశాంత్, ప్రవీన్ సాయికుమార్, విష్ణు. భరత్ కుమార్. గణేష్, సంపత్, హేమంత్, విశాల్, యశ్వంత్ తదితరులు పాల్గోన్నారు.

# ఘనంగా చాకలి ఐలమ్మ జయంతి వేడుకలు



మంథని( ప్రశ్న న్యూస్ )మంథని నియోజకవర్గ శాసనసభ సభ్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు కార్యనిర్వాహక కార్యాలయంలో మన ప్రియతమ నాయకులు దుద్దిల్ల శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో చాకలి ఐలమ్మ 128వ జయంతి సందర్భంగా వారి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించడం జరిగింది సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ భూమి కోసం భుక్తి కోసం పీడిత ప్రజల విముక్తి కోసం పోరాటం చేసిన వీర వనిత చాకలి ఐలమ్మ అని తెలిపారుతెలంగాణ ఆడపడుచు చాకలి ఐలమ్మ రజాకార్ల పటేల్ పట్వారి నిరంకుశత్వానికి వ్యతిరేకంగా పోరాడిన యోధురాలు చాకలి ఐలమ్మ పెత్తందారి వ్యవస్థను రూపుమాపుట కొరకు ప్రాణత్యాగం చేసిన దీరవనిత చాకలి ఐలమ్మ యొక్క స్ఫూర్తి తీసుకొని జవహర్లాల్ నెహ్రూ నుండి మొదలు పెడితే పివీనర్సింగ్ రావు వరకు భూ సంస్కరణల చట్టం తీసుకువచ్చి పేద బడుగు బలహీనవర్గాలకు భూ పంపిణీ కార్యక్రమం చేపట్టడం జరిగింది కనుక నిజమైన చాకలి ఐలమ్మ వారసురు ఎవరన్నా ఉన్నారంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీ మాత్రమే శ్రీధర్ బాబు నాయకత్వంలో వారి ఆశయాలను ముందుకు తీసుకెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు జిల్లా నాయకులు ఎస్సీ సెల్. బీసీ సెల్. మైనార్టీ సెల్. ఎస్టీ సెల్. యూత్ కాంగ్రెస్ మహిళా విభాగం అన్ని అనుబంధ సంఘ నాయకులు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు

# అంగన్వాడి సమ్మెకు మద్దతుగా మున్సిపల్ కార్మికుల సంఘీభావ ర్యాలీ

**అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం అందజేత.**



మంథని( ప్రశ్న న్యూస్ ) అంగన్వాడి ఉద్యోగులు చేస్తున్న సమ్మెకు మద్దతుగా ఈ రోజు మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయిస్ యూనియన్ మంథని మున్సిపాలిటీ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు అంగన్వాడి సమ్మెకు మద్దతు తెలియజేసి అంగన్వాడి ఉద్యోగులతో సంఘీభావ ర్యాలీ నిర్వహించారు.అనంతరం మంథని అంబేద్కర్ చౌరస్తాలో అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని అందజేశారు.లిఈ సందర్భంగా సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు బూడిద గణేష్ మాట్లాడుతూ.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగంలోని కార్మికుల జన్మ హక్కు అయిన సమ్మె హక్కు ప్రకారం అంగన్వాడి ఉద్యోగులు సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం సమ్మె హక్కును కాలరాస్తూ చట్టబద్ధమైన అంగన్వాడి సమ్మెను విచ్ఛిన్నం చేస్తుందని అన్నారు.ఓ అంబేద్కర్ మహనీయుడా ముఖ్యమంత్రి కెసిఆర్ కి జ్ఞానోదయం కలిగించి అంగన్వాడి ఆడపడుచుల సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింపజేయాలని కోరుతూ అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రాన్ని సమర్పిస్తున్నాం. కార్యక్రమంలో సిఐటియు నాయకులు బాబు రవి, మున్సిపల్ కార్మికులు గడిపెల్లి మల్లేష్, చిప్పకుర్తి చందు, సింగారం గట్టయ్య,ఎడ్లపెల్లి రాజయ్య,అంగన్వాడి ఉద్యోగులు సుగుణ,సులోచన, రాజమ్మ తదితరులు పాల్గొన్నారు.

# నిజాంపేట్లో స్వామివారి లడ్డు ప్రసాదం దక్కించుకున్న వెంకట్ రెడ్డి



కుత్బుల్లాపూర్(ప్రశ్న న్యూస్) నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని నిజాంపేట్ టెంపుల్ బస్ స్టాప్ వద్ద అచటెస్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొలువుదీరిన గణనాథుడు తొమ్మిది రోజులు ప్రత్యేక పూజలు అందుకున్న అనంతరం మంగళవారం అసోసియేషన్ సభ్యులు స్వామివారి లడ్డు ప్రసాదంకు వేలం పాట నిర్వహించారు. ఈ వేలం పాటలో స్థానికులు సాయి మణికంఠ పూజా సామాగ్రి యజమాని వెంకట్ రెడ్డి రూ. 4,00,000కు సంయుక్తంగా లడ్డును దక్కించుకున్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, కార్పొరేటర్లు సురేష్ రెడ్డి, సీనియర్ నాయకులు కోలన్ సునీల్ రెడ్డి, ఆవుల జగన్ యాదవ్, యువ నాయకులు ఆనంద్ రెడ్డి, అచటెస్ యూత్ అసోసియేషన్ సభ్యులు, ప్రజలు, భక్తులు పాల్గొన్నారు.

# భక్తులతో కిటకిటలాడిన బాలాపూర్



బాలాపూర్ (ప్రశ్న న్యూస్) వినాయక చవితి వస్తుందంటేనే అందరి చూపు బాలాపూర్ వైపే ఉంటుంది. రాష్ట్రంలోనే అత్యధిక ధర పలికే గణేష్ లడ్డు లో బాలాపూర్ గణేష్ లడ్డుదే అగ్రస్థానం. నవరాత్రులలో అత్యంత భారీ ఎత్తున రంగు రంగుల దీపాల మధ్య ఎంతో సుందరంగా ఏర్పాటు చేసిన సెట్టింగ్ ల మధ్య ప్రతిష్టించిన భారీ వినాయక విగ్రహం చూపరులను కట్టిపడేస్తుంది. ప్రతి సంవత్సరం ఒక ప్రత్యేకతను సంతరించుకునే గణేష్ విగ్రహం ఈ సంవత్సరం చెవులను ఊపడం, కండ్లు తెరుస్తు మూస్తుండడం, పైన ఉన్న నాగేంద్రుడు అటు ఇటు కదలడం వంటి ప్రత్యేకతలతో ప్రతిష్టించడం విశేషం. రాష్ట్ర వ్యాప్తంగా ఎంతో ప్రాచూర్యం పొందిన బాలాపూర్ గణనాథుని దర్శించుకునేందుకు రాష్ట్ర నలుమూలల నుండి రావడంతో బాలాపూర్ పరిసర ప్రాంతాలన్ని జనసంద్రంగా మారాయి. అలాగే గణనాథుని దర్శించుకునేందుకు రాజకీయ నాయకులు, అధికారులు పోటెత్తడంతో పోలీసులు గట్టి భధ్రతను ఏర్పాటు చేసారు. నిమజ్జనానికి ఒక్క రోజే మిగిలి ఉండడంతో భక్తుల తాకిడి పెరిగిందని నిర్వాహకులు తెలిపారు.

# నాలా కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు

- 2 నోటీసులు ఇచ్చి కూడా కూల్చివేతాలు చేయని అధికారులు
- రాజకీయ నాయకుల అండనే అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తుందా.?
- నాచారం, మల్లాపూర్ డివిజన్ లలో అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోతుంది



**నాచారం (ప్రశ్న న్యూస్)** నాచారం డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలు జోరుగా సాగుతున్నాయి. అధికారుల ఉదాసీనత సిబ్బంది నిర్లక్ష్యంతో ప్రభుత్వాదానికి భారీగా గండి పడుతుంది. ఇంత జరుగుతున్న ఉన్నతాధికారులు మాత్రం నిమ్మకు నేరెత్తనట్లు వ్యవహరిస్తున్నారు. అక్రమ నిర్మాణాలకు 2 నోటీసులు జారీ చేసి కూల్చివేతలు చేయకుండా మౌనం వహించడం విడ్డూరంగా మారిందని ప్రతిపక్ష నాయకులు మండిపడుతున్నారు. ఉప్పల్ నియోజకవర్గానికి నాచారం, మల్లాపూర్ డివిజన్ కు ఒకే పార్టీకి చెందిన ఎమ్మెల్యే కార్పొరేటర్ కావడంతో ఇక అధికారులు సైతం చర్యలు తీసుకోవడానికి వెనుకడుగు వేస్తున్నారు. ఇక్కడ ప్రతిపక్ష నాయకులు ఎన్ని ఫిర్యాదులు చేసినా టౌన్ ప్లానింగ్ అధికారులు అసలు స్పందించడం లేదని అక్రమ నిర్మాణాలకు బయట వైపు రంగులు వేసుకొని లోపలవైపు తర్వాగా పనులు పూర్తి చేయాలని అధికారులు, ప్రజా ప్రతినిధి చెప్పడం విడ్డూరంగా మారింది. అయితే ఇంద్రనగర్, రాఘవేంద్ర నగర్ కాలనీలోని నాలా కబ్జా చేసి అక్రమ నిర్మాణాలు చేసిన ఇప్పటివరకు కూల్చివేతలు చేయకపోవడం వెనుక ఓ బిఆర్ఎస్ నాయకుని హస్తం ఉందని స్థానికులు మండిపడుతున్నారు. నాలాపైన గోడ పెట్టి మరి అక్రమ నిర్మాణం చేస్తుంటే ఇటు ఇంజనీరింగ్ అధికారులు, అటు టౌన్ ప్లానింగ్ అధికారులు మామూళ్ల మత్తులో ఉండడం ప్రజా శ్రేయస్సుకు ఇబ్బందిగా మారింది. ఇంటి నెంబర్ 4-7-9/223,224 లో, పక్కింటిలో కూడా అక్రమ నిర్మాణం చేస్తున్న ఇప్పటివరకు కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు కూల్చివేతలు చేయకపోవడం విడ్డూరంగా మారిందని స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైన కాప్రా సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులు స్పందించి ఈ అక్రమ నిర్మాణాలను వెంటనే కూల్చివేయాలని లేని పక్షంలో జోనల్ కమిషనర్, జిహెచ్ఎంసి కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామని స్థానికులు హెచ్చరిస్తున్నారు.



## శ్రీశైలం ప్రాజెక్టు గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో నలుగురు విద్యార్థులు మిస్సింగ్




శ్రీశైలం (ప్రశ్న న్యూస్)మండలం ప్రాజెక్టు గురుకుల పాఠశాలలో గత నాలుగు రోజుల క్రితం నుండి నలుగురు విద్యార్థులు పాఠశాలలో గాని హాస్టల్లో గాని లేకపోవడం తో మిగతా విద్యార్థులు



భయాందోళనకు గురవుతున్నారు.ఈ నలుగురు విద్యార్థులు ఎక్కడికి వెళ్లారు ఎక్కడున్నారు అనే సమాచారం పాఠశాల హెడ్మాస్టర్ కి తెలియకపోవడం స్కూల్ యాజమాన్యం నిర్లక్ష్యం ఎంతవరకు ఉందో దీనిని బట్టి అర్థం చేసుకోవచ్చు అని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు.విద్యార్థులు కనిపించకుండా నాలుగు రోజులు అవుతున్న తల్లిదండ్రులకు తెలియ చేయలేదు ఎందుకని ఆ ఆచూకీ లేని విద్యార్థుల తల్లిదండ్రులు స్కూల్ హెడ్మాస్టర్ అడిగిన నిర్లక్ష్యంగా సమాధానం చెబుతుండని విద్యార్థుల తల్లిదండ్రులు భయాందోళన చెందుతున్నారు.ఈ యొక్క సమాచారాన్ని ఆ స్కూల్ హెడ్మాస్టర్ శ్రీశైలం ప్రాజెక్టులోని స్థానిక ఐటిడిఏ పిఓ కి గాని మిగతా అధికారులకు గాని తెలియజేయకుండా ఉండడం ఏమిటని దీని మీద అనుమానాలు ఉన్నాయని విద్యార్థుల యొక్క తల్లిదండ్రులు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. మా బిడ్డలను మాకు అప్పగించాలని స్కూల్ యాజమాన్యాన్ని విద్యార్థుల తల్లిదండ్రులు గట్టిగా నిలదీయడం జరిగింది. విద్యార్థులు కనిపించకపోవడాన్ని పాఠశాల హెడ్మాస్టర్ ఎందుకు పోలీసులకు గాని తల్లిదండ్రులకు గాని సమాచారం ఇవ్వకపోవడం దేనికని విద్యార్థి తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మీడియా మిత్రులతో విద్యార్థుల తల్లిదండ్రులు మాట్లాడుతూ ఇటువంటి నిర్లక్ష్యం విధులు నిర్వహిస్తున్న హెడ్మాస్టర్ ని వెంటనే తొలగించి కొత్త హెడ్మాస్టర్ ను నియమించాలని అలాగే మా పిల్లలను మాకు అప్పగించాలని ఉన్నతాధికారులను కోరడం జరిగింది.

### పత్రికలలో కథనాలు వచ్చిన జాంతానై

## అక్రమ నిర్మాణాలే మా డ్యూటీ

- సికింద్రాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారుల తీరుపై ప్రజల ఆగ్రహం
- ఏసీపి మారినప్పుడల్ల నోటీసులు జారీ చేస్తారా.?
- ఒక అక్రమ నిర్మాణానికి నాలుగు నోటీసులు ఎందుకు.?
- నోటీసుల రూపంలో వసూల్ దందానా.?



సీతాఫలమండి (ప్రశ్న న్యూస్) సికింద్రాబాద్ నియోజకవర్గంలోని సీతాఫలమండి డివిజన్ పరిధిలో అక్రమ నిర్మాణాలకు కొదవ లేకుండా పోయింది. అధికారులు అవినీతికి పరవకాష్టగా అక్రమ నిర్మాణాలు వెక్కిరిస్తున్నాయి. లంచాలు తీసుకొని సికింద్రాబాద్ టౌన్ ప్లానింగ్ అధికారులు మౌనం వహిస్తున్నారు ముందు బయట వైపు రంగులు వేస్తూ నిర్మాణాలు జరుగుతున్న ఇప్పటివరకు నోటీసులు ఇవ్వలేదంటూ కల్లిబోల్లి కబుర్లు చెబుతున్నారు. మాజీ ఏసీపి ముంతాజ్ బేగం సమయంలో ఈ అక్రమ నిర్మాణాలకు 2 నోటీసులు జారీ చేసి కూల్చివేతలు చేయకుండా కాలక్షేపం చేశారు. అయితే ప్రస్తుత ఏసిపి రజిత అక్రమ నిర్మాణాలను కూల్చివేతలు చేయకుండా నోటీసులు ఇచ్చామంటూ కాలక్షేపం చేయడం పలు అనుమానాలకు తాగిస్తుంది. ఒక అక్రమ నిర్మాణానికి ఏసీపీలు మారినప్పుడల్ల నోటీసులు జారీ చేస్తారా.? లేక 2 నోటీసులు జారీ చేసి కూల్చివేతలు చేస్తారా అన్నదే ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. సీతాఫలమండి డివిజన్ శ్రీనివాస నగర్ కాలనీలోని ఎదురింటి నెంబర్ 11- 3-337 అక్రమ నిర్మాణం. పక్కింటి నెంబర్ 11-3-296/8/1 అక్రమ నిర్మాణం జరుగుతున్న ఇప్పటివరకు కూల్చివేతలు చేయకపోవడం విడ్డూరంగా మారింది. ఈ అక్రమ నిర్మాణాలను ముందుగా బయట వైపుకు పూర్తి చేసి రంగులు వేస్తున్నారు. ఈ సూచనలు సలహాలు ఇచ్చేది టౌన్ ప్లానింగ్ అధికారులేనని ఎందుకంటే లంచాలు తీసుకున్నారు కాబట్టి అక్రమ నిర్మాణదారులకు అండగా నిలుస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. ఏది ఏమైనా అక్రమ నిర్మాణాలను ప్రోత్సహిస్తున్న సికింద్రాబాద్ సర్కిల్ టౌన్ ప్లానింగ్ అధికారులపై చర్యలు తీసుకోవాలని స్థానికులు డిమాండ్ చేస్తున్నారు.

### ఏసీపీ స్పందించరా.? కూల్చివేతరు చేయరా.?

సికింద్రాబాద్ సర్కిల్ ఏసీపీగా రజిత భాధ్యాతలు చేపట్టిన తర్వాత అక్రమ నిర్మాణాలపై చర్యలు తీసుకోవడానికి జంకుతున్నారు. ప్రజా ప్రతినిధుల ఒత్తిడి, రాజకీయ పలుకుబడి, మాజీ అధికారులు అవినీతి ఎక్కడ బయట పడుతుందో అని ఆచితూచి ఏసీపి అడుగులు వేస్తున్నారు. గత అధికారుల అవినీతిని



కప్పిపుచ్చుకోవడానికి ఇలా చేస్తున్నారని స్థానికులు మండిపడుతున్నారు. పత్రికలో కథనాలు వచ్చిన ఏసీపి రజిత స్పందించకపోవడం విడ్డూరంగా మారిందని మాజీ ఏసీపి ముంతాజ్ బేగం నోటీసులు జారీ చేసిన వాటికి ప్రస్తుత ఏసిపి రజిత తిరిగి నోటీసులు జారీ చేయడం విడురంగా మారింది. ఒక భవనానికి ఎన్ని నోటీసులు ఇస్తారని అక్రమ నిర్మాణదారులు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నట్లు సమాచారం.

## శ్రీశైల క్షేత్రం లో నిత్య అన్నదాన వితరణ కు రూ, లక్ష విరాళం

### దాతకు బాండు అందజేస్తున్న ఆలయ సహాయ కార్యిర్వహణాధికారి




శ్రీశైలం(ప్రశ్న న్యూస్ ) శ్రీశైల మహాక్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం శ్రీశైల దేవస్థానం నిర్వహిస్తున్న నిత్య అన్నదానికి, కృష్ణా జిల్లా వాస్తవ్యులు శ్రావణి అల్కో బ్రేవ్ ప్రైవేట్ లిమిటెడ్ , 1,00,000/- విరాళాన్ని ఆలయ సహాయ కార్యిర్వహణాధికారి ఫణీంద్ర ప్రసాద్ కు అందజేశారు. దాతకు స్వామి అమ్మవార్ల దర్శనం దేవస్థానం తరపున స్వామి అమ్మవార్ల శేష వస్త్రాలు లడ్డూ ప్రసాదం అందజేశారు

# తమిళనాడు వర్సెస్ కర్ణాటక నీటి యుద్ధం పీక్స్

### - ఎలుకలను నోట్లో పెట్టుకుని రైతుల నిరసన

- తమిళనాడు, కర్ణాటక మధ్య కావేరీ జలాల వివాదం
- చనిపోయిన ఎలుకలను నోట్లో పెట్టుకుని తమిళ రైతుల నిరసన
- ఇప్పటికే బెంగళూరు బంద్ నిర్వహించిన కన్నడ రైతులు



చెన్నై (ప్రశ్న న్యూస్) దశాబ్దాలుగా కావేరీ జలాలకు సంబంధించి కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల మధ్య సాగుతున్న వివాదం ప్రస్తుతం మరోసారి తెరపైకి వచ్చింది. కావేరీ జలాల కోసం రెండు రాష్ట్రాల అన్నదాతలు రోడ్డెక్కుతుండటంతో పరిస్థితి చిలికి చిలికి గాలివాన లాగా తయారవుతోంది. అయితే కావేరీ నదీ జలాల నుంచి తమిళనాడుకు సెప్టెంబరు 13 వ తేదీ నుంచి 15 రోజుల పాటు రోజుకు 5 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేయాలని కావేరీ వాటర్ మేనేజ్‌మెంట్ అథారిటీ - సీడబ్ల్యుఎంఏ ఇటీవల ఆదేశాలు ఇచ్చింది. అయితే దీనిపై కర్ణాటక రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత వ్యక్తం అయింది. ఈ ఉత్తర్వులను అడ్డుకోవాలని కర్ణాటక సర్కార్ సుప్రీంకోర్టును ఆశ్రయించడంతో అక్కడ సిద్ధరామయ్య సర్కార్‌కు చుక్కెదురైంది. నీటి విడుదలపై కావేరీ వాటర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఇచ్చిన ఉత్తర్వులపై జోక్యం చేసుకునేందుకు సుప్రీంకోర్టు నిరాకరించింది. అయితే ఈసారి వర్షాభావ పరిస్థితులు ఉన్నాయని ఈ నేపథ్యంలోనే తమకు తాగు, సాగు నీటి అవసరాలు ఉండటంతో నీటిని విడుదల చేసే పరిస్థితి లేదని కర్ణాటక ప్రభుత్వం చెప్పింది. ఈ నేపథ్యంలోనే తమిళనాడు రైతులు తాజాగా సరికొత్తగా నిరసనలు చేపట్టారు. తిరుచ్చిలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో అర్ధ నగ్నంగా ఉండి.. నోట్లో చనిపోయిన ఎలుకలను పెట్టుకుని ఆందోళన చేశారు. కావేరీ జలాలు విడుదల చేయకపోతే ఎడారిగా మారే తమ ప్రాంతంలో ఎలుకలు తిని బతకాలా అంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

అటు తమిళనాడుకు నీటి విడుదల చేయాలని కావేరీ వాటర్ మేనేజ్‌మెంట్ అథారిటీ ఇచ్చిన ఉత్తర్వులకు వ్యతిరేకంగా కర్ణాటకలోనూ తీవ్ర నిరసనలు వ్యక్తం అవుతున్నాయి. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ రాజధాని బెంగళూరులో రైతు సంఘాలు మంగళవారం బంద్ నిర్వహించాయి. బెంగళూరు బంద్ నేపథ్యంలో సోమవారం అర్ధరాత్రి నుంచి మంగళవారం అర్ధరాత్రి వరకు నగరం మొత్తం పోలీసులు 144 సెక్షన్ విధించారు. ఇక బెంగళూరులోని వివిధ పోలీస్ స్టేషన్ల పరిధిలో సుమారు వెయ్యి మందిని అదుపులోకి తీసుకున్నట్లు తెలిపారు. బెంగళూరు బంద్ కారణంగా మంగళవారం నగరంలోని అన్ని పాఠశాలలు, కళాశాలలకు సెలవు ప్రకటించారు. అయితే బెంగళూరు మెట్రో సేవలు మాత్రం యధావిధిగా పనిచేస్తున్నాయి. ఈసారి కర్ణాటకలో నైరుతి రుతుపవనాలు ప్రభావంతో జులై నుంచి ఆగస్టు చివరి వరకు 56 శాతం తక్కువ వర్షపాతం నమోదైంది. దీంతో కావేరి జలాశయాల్లో నీరు తగ్గిపోవడంతో తమిళనాడుకు నీటిని విడుదల చేయలేమని కర్ణాటక స్పష్టం చేసింది. కానీ అటు తమిళనాడు మాత్రం.. కావేరి నుంచి తమ వాటాగా 12 వేల క్యూసెక్కుల నీరు ఇవ్వాలని కోరింది. రెండు రాష్ట్రాల పరిస్థితిని పరిగణలోకి తీసుకున్న కావేరీ వాటర్ మేనేజ్‌మెంట్ అథారిటీ రోజుకు 5 వేల క్యూసెక్కుల నీటిని తమిళనాడుకు విడుదల చేయాలని కర్ణాటకకు ఆదేశాలు జారీ చేసింది. అయితే ఈ నిర్ణయంపై సుప్రీంకోర్టుకు వెళ్లిన కర్ణాటకకు ఎదురుదెబ్బ తగిలింది. తాము జోక్యం చేసుకోలేమని ధర్మాసనం స్పష్టం చేసింది.

## టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో చేరికలు

**హైదరాబాద్** నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి చెందిన పలువురు బీఆరెస్ నుంచి కాంగ్రెస్ లో చేరారు. వీళ్లందరికి టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి తన నివాసంలో కండూవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైస్ ఎంపీపీ నిర్మల, ఎంపీటీసీలు కృష్ణయ్య, శ్రీను, రాజు, మల్లయ్య, మాజీ ఎంపీటీసీలు రమణారావు, శాంతయ్య, సర్పంచ్ స్వామి, ఉపసర్పంచ్ భగవంత్ గౌడ్, ఖంఅూ డైరెక్టర్లు రామచంద్ర రావు, తిరుపతయ్య, మాజీ సర్పంచులు నర్సింహా, బుచ్చన్న, కుర్మయ్య, కౌన్సిలర్ శ్రీనివాసులు, ఇతర కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరారు.

## అలేరు ఎమ్మెల్యే సునీతకు జరిమాన విధించిన హైకోర్టు

**హైదరాబాద్** ఆలేరు ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డికి 10 వేల జరిమానా తెలంగాణ హైకోర్టు విధించింది. 2018 ఎన్నికల అఫిడవిట్ లో ఆస్తులను చూపకుండా, తప్పుడు సమాచారాన్ని ఇచ్చారని హైకోర్టులో ఎన్నికల పిటీషన్ లో ఆలేరుకు చెందిన బోరెడ్డి అయోధ్య రెడ్డి ఇంప్లీడ్ అయ్యారు. 2018 కి చెందిన కేసులో ఇప్పటివరకూ కౌంటర్ పిటీషన్ దాఖలు చేయక పోవడంతో హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ నేపథ్యంలో గొంగిడి సునీతకు 10 వేల రూపాయల జరిమానా హైకోర్టు విధించింది.తదుపరి విచారణ తేదీ అయిన అక్టోబరు 3 లోగా కౌంటర్ దాఖలు చేయకుంటే, కౌంటర్ దాఖలుకు అవకాశం లేదని హైకోర్టు స్పష్టం చేసింది.

## ఇద్దరు మైనర్ బాలికలు అదృశ్యం

**మేడ్చల్** జీడిమెట్ల పియస్ పరిధిలో ఇద్దరు మైనర్ అమ్మాయిలు అదృశ్యం అయ్యారు. తల్లిదండ్రులు మందలించారని మంగళవారం ఉదయం ఇంట్లో నుండి డబ్బులు తీసుకొని వెళ్లిపోయారు. పి.దీక్షిత( 13) 9వ తరగతి ,యం.విజయ 10 వతరగతి (14) ఇద్దరు ద్వారక నగర్ చింతల్ కు చెందిన వారు. పిల్లలు కనిపించకపోవడంతో తల్లిదండ్రులు పోలీసులను ఆశ్రయించారు. జీడిమెట్ల పోలీసులు మిస్సింగ్ కేసు నమోదుచేసుకొని దర్యాప్తు చేస్తున్నారు

# వ్యూహం మార్చిన తెలంగాణ కాంగ్రెస్

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ సమయాత్తమవుతోంది. ఇతర పార్టీలకు చెందిన అసంతృప్తులను పార్టీలోకి చేర్చుకుంటుంది. బీఆర్ఎస్ పార్టీలో సీటు ఆశించి భంగపడ్డ నేతలు పార్టీలోకి ఆహ్వానిస్తుంది. ఇప్పటికే పలువురు నేతలు పార్టీలో చేరగా.. రేపు బీఆర్ఎస్ మైనంపల్లి హన్మంతరావు హస్తం గూటికి చేరనున్నారు. ఇక ఓ వైపు ఇతర పార్టీల నేతలకు గాలం వేస్తూనే.. అభ్యర్థుల ప్రకటనపై కసరత్తు చేస్తోంది. ఇటీవల భేటీ అయిన కాంగ్రెస్ స్క్రీనింగ్ కమిటీ 80 మంది అభ్యర్థులను ఖరారు చేసింది. మిగతా స్థానాలకు కూడా అభ్యర్థులను ప్రకటించాలని డిసైడ్ అయింది. మొదటి విడతలో 80 స్థానాలకు అభ్యర్థులను ప్రకటించాలని అనుకున్న కాంగ్రెస్ తన వ్యూహాన్ని మార్చుకుంది. మొత్తం ఒకేసారి అభర్థులను ప్రకటించాలని డిసైడ్ అయినట్లు తెలిసింది. ఒకేసారి అభ్యర్థులందరినీ ప్రకటించి, ఆ తర్వాత ఎన్నికల ప్రచారాన్ని ముమ్మరం చేయాలని కాంగ్రెస్ యోచిస్తోంది. పార్టీకి బలమైన అభ్యర్థి లేని నియోజకవర్గాల్లో ఇతర పార్టీల్లోని నేతలను ఆహ్వానిస్తోంది. వారికి టికెట్లు ఇస్తామని హామీ ఇవ్వడంతో ఎప్పటినుంచో ఉన్న నేతలు అసంతృప్తితో ఉన్నారు. దీంతో అలాంటి నేతలను టీపీసీసీ బుజ్జగిస్తూనే ఇతర పార్టీల నుంచి చేరికలను ప్రోత్సహిస్తోంది. టికెట్ ఎవరికి వచ్చినా పార్టీ కోసం పనిచేయాలని కోరుతున్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే ప్రభుత్వంలో ప్రాధాన్యత ఇస్తామని, నామినేటెడ్ పదవులు కట్టబెడతామంటూ అసంతృప్త నేతలను బుజ్జగిస్తున్నారు. త్వరలోనే అన్ని స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసి ఆమోదం కోసం అధిష్ఠానానికి పంపేందుకు సిద్ధమవుతున్నారు.

### మళ్లీ కాంగ్రెస్ గూటికి అనిల్

ఇటీవల కాంగ్రెస్ పార్టీకి గుడ్‌బై చెప్పి బీఆర్ఎస్‌లో చేరిన కుంభం అనిల్ కుమార్ రెడ్డి తిరిగి సొంత గూటికి చేరారు. టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి సోమవారం ఆయన ఇంటికి వెళ్లి పార్టీలోకి ఆహ్వానించగా హస్తం గూటికి చేరారు. ఎంపీ కోమటిరెడ్డిపై తీవ్ర విమర్శలు చేసిన అనిల్ నెల క్రితమే కేసీఆర్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. అయితే బీఆర్ఎస్ పార్టీలో సరైన ప్రాధాన్యం లేకపోవటం, భువనగిరిలో కాంగ్రెస్ తరుపున అనిల్‌కు అనుకూలంగా సర్వేలు రావటంతో తిరిగి ఆయన సొంత గూటికి చేరుకున్నారు. కార్యకర్తల ఆహ్వానం మేరకు అనిల్ మళ్లీ కాంగ్రెస్‌లోకి వచ్చారని ఆయనకు పార్టీలో సముచితమైన స్థానం ఇస్తామని రేవంత్ స్పష్టం చేశారు. పార్టీ ముఖ్య నేత కేసీ వేణుగోపాల్ తనకు నేరుగా ఫోన్ చేసి కాంగ్రెస్‌లోకి వస్తే గెలుస్తావని చెప్పారని అనిల్‌కుమార్‌రెడ్డి తెలిపారు. చిన్న చిన్న విభేదాలతో బీఆర్ఎస్‌లో పార్టీలో చేరినా తిరిగి కాంగ్రెస్‌లోకి వచ్చినందుకు సంతోషంగా ఉందన్నారు.

# కొత్త పథకాలు.. వారే టార్గెట్

అమలు చేయని నిరుద్యోగ భృతిపైనా చర్చ జరుగుతున్నట్లు సమాచారం. నిరుద్యోగ యువత సంఖ్యపై స్పష్టత వచ్చిన తర్వాత సీఎం దీనిపై నిర్ణయం తీసుకోవాలని భావిస్తున్నట్లు పార్టీ కీలక నేత వెల్లడించారు. ఇక కర్ణాటక తరహాలో ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణం, పాఠశాలలు, కళాశాలలకు వెళ్లే విద్యార్థినులకు సైకిళ్లు, శానిటరీ న్యాప్‌కిన్లు ఉచితంగా పంపిణీ చేసే ప్రతిపాదనను పార్టీ పరిశీలిస్తోంది. ఇటీవలే సీఎం బ్రేక్‌ఫాస్ట్ స్కీమ్ ప్రకటించారు. దసరా నుంచి అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజనంతో పాటు ఉదయం టిఫిన్లు కూడా అందించాలని నిర్ణయం తీసుకున్నారు. ఇలా బీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాలను ఆకట్టుకునేలా మేనిఫెస్టో రూపొందిస్తున్నట్లు తెలిసింది.

# కేంద్రంపై సుప్రీం కోర్టు సీరియస్

న్యాయ మంత్రిత్వ శాఖపై ధిక్కార చర్యలు తీసుకోవాలని కోరుతూ బెంగళూరుకు చెందిన అడ్వొకేట్స్ అసోసియేషన్ పిటిషన్ దాఖలు చేసింది. దీనికి ఎన్జీవో కామన్ కాజ్ దాఖలు చేసిన రిట్ పిటిషన్ కూడా జోడించారు. ఎన్జీవో కామన్ కాజ్ తరఫున న్యాయవాది ప్రశాంత్ భూషణ్ మాట్లాడుతూ నియామకాల్లో జాప్యం కారణంగా చాలా మందిద న్యాయవాదులు న్యాయమూర్తి పదవికి తమ సమ్మతిని ఉపసంహరించుకున్నారని చెప్పారు. హైకోర్టులు సిఫార్సు చేసిన జడ్జీల పేర్లను కొలీజియంకు పంపకుండా కేంద్ర ప్రభుత్వం జాప్యం చేస్తున్న అంశాన్ని నిశితంగా పరిశీలిస్తున్నట్లు సుప్రీం కోర్టు వెల్లడించింది. 10 నెలలుగా 80 మంది పేర్లను పెండింగ్ లో ఉంచారు. ఇందులో కేవలం ప్రాథమిక ప్రక్రియ మాత్రమే జరిగింది. కొలీజియం నిర్ణయం తీసుకునేలా మీ అభిప్రాయం తెలుసుకోవాలంటూ జస్టిస్ కౌల్ కేంద్రాన్ని ఉద్దేశించి వ్యాఖ్యానించారు.

### ఏజీకి 2 వారాల సమయం ఇచ్చిన సుప్రీం కోర్టు

26 మంది జడ్జీల బదిలీలు, ఓ సున్నితమైన హైకోర్టులో చీఫ్ జస్టిస్ నియామకం పెండింగ్ లో ఉన్నాయని సుప్రీం కోర్టు పేర్కొంది. హైకోర్టు సిఫార్సు చేసిన తర్వాత కొలీజియంకు పంపని పేర్లు ఎన్ని ఉన్నాయో తమ వద్ద పూర్తి సమాచారం ఉందని సుప్రీం కోర్టు జడ్జి జస్టిస్ కౌల్ అన్నారు. ఈ అంశంపై స్పందించేందుకు వారం సమయం కావాలని అటార్నీ జనరల్ ఆర్ వెంకట్రమణి గడువు కోరారు. దీంతో బెంచ్ ఆయనకు రెండు వారాల సమయం ఇచ్చింది. అలాగే కేంద్రం వాదనతో తిరిగి రావాలని కూడా ఆదేశించింది. దీంతో ఈ కేసు విచారణ అక్టోబర్ 9వ తేదీకి వాయిదా పడింది.

### కేంద్రం చేస్తున్న జాప్యంపై సుప్రీం తీవ్ర అసహనం

కేంద్రం జాప్యంపై సుప్రీం కోర్టు న్యాయమూర్తి జస్టిస్ కౌల్ తీవ్ర అసహనం వ్యక్తం చేశారు. తాను చెప్పాల్సింది ఎంతో ఉందని, కానీ ఇక్కడితో ఆపేస్తున్నానని వ్యాఖ్యానించారు. అటార్నీ జనరల్ స్పందించడానికి ఒక వారం గడువు కోరడం వల్ల తాను మౌనంగా ఉంటున్నానని, తదుపరి విచారణలో మాత్రం తాను నిశ్శబ్దంగా ఉండబోనని అన్నారు. న్యాయమూర్తుల నియామకం అనేది సుప్రీం కోర్టు, కార్యనిర్వాహక వ్యవస్థల మధ్య వివాదంలో కీలకమైన అంశంగా మారినట్లు తెలిపారు.న్యాయమూర్తుల ఎంపికలో ప్రభుత్వ పాత్ర ఉండాలని కేంద్ర మంత్రులు వాదిస్తున్నారు. కానీ న్యాయమూర్తుల నియామకాల్లో కేంద్రానికి హక్కు కల్పించే జాతీయ న్యాయ నియామకాల చట్టాన్ని అక్టోబర్ 2015లో సుప్రీం కోర్టు కొట్టివేసింది.

# రాష్ట్రపతి ద్రౌపది ముర్ముతో నారా లోకేశ్ భేష

ఆయన బెయిల్ కోసం పోరాడుతూ ఉన్నారు. మరోవైపు చంద్రబాబు అరెస్ట్ పై పోరాటం చేస్తూ, తన తండ్రి అరెస్టు నేపథ్యంలో కావలసిన మద్దతును కూడగడుతున్నారు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్.ఈ క్రమంలో ఆయన ప్రస్తుతం దేశ రాజధాని ఢిల్లీలో పార్లమెంటు సమావేశాలలో టిడిపి ఎంపీలకు దిశా నిర్దేశం చేయడంతో పాటు ఢిల్లీ పెద్దలను కూడా కలుస్తున్నారు. ఇప్పటికే స్కిల్ డెవలప్మెంట్ కేసు వ్యవహారంలో జాతీయ మీడియా ముందు తమ వాణిని వినిపించిన లోకేష్, చంద్రబాబును కక్ష సాధింపు చర్యలో భాగంగా, ఎటువంటి ఆధారాలు లేకుండా అక్రమంగా అరెస్ట్ చేశారని ఆరోపించారు.

మరొకవైపు పార్లమెంట్లోనూ చంద్రబాబు వ్యవహారం ప్రస్తావనకు వచ్చే విధంగా లోకేష్ టిడిపి ఎంపీలకు దిశా నిర్దేశం చేశారు. ఢిల్లీ వేదికగా నిరసన గళాన్ని వినిపించారు. ఇక తాజాగా భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ను టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ కలిశారు. టిడిపి ఎంపీలు కేశినేని నాని, గల్లా జయదేవ్, రామ్మోహన్ నాయుడు, కనకమేడల రవీంద్ర కుమార్ లతో కలిసి రాష్ట్రపతిని కలిశారు.

ద్రౌపది ముర్మును కలిసిన నారా లోకేష్ టిడిపి అధినేత చంద్రబాబు అరెస్ట్ విషయాన్ని ఈ సందర్భంగా రాష్ట్రపతి దృష్టికి తీసుకువెళ్లారు.జగన్ పాలన అరాచకాల మయమని, ఆయన విపక్షాలను అణిచి వేస్తున్నారని లోకేష్ రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు వివరించారు. అక్రమ కేసులో కక్షపూరితంగా చంద్రబాబుని అరెస్టు చేశారని లోకేష్ పేర్కొన్నారు.

ఈ వ్యవహారంలో రాష్ట్రపతి చొరవ చూపాలని నారా లోకేష్ ఆమెకు విజ్ఞప్తి చేసినట్టు సమాచారం. అయితే లోకేష్ తో పాటు తెలుగుదేశం పార్టీ నేతల బృందం చెప్పిన విషయాలను రాష్ట్రపతి సానుకూలంగా విన్నట్టు తెలుస్తుంది. జాతీయ స్థాయిలో చంద్రబాబుకు మద్దతు కూడగట్టటం కోసం లోకేష్ ఇప్పుడు హస్తిన వేదికగా నానా అగచాట్లు పడుతున్నారు.

# సిమెంట్ పోల్‌ను ఢీకొన్న బైకు

## – మహిళ మృతి..మరోకరికి తీవ్ర గాయాలు

**నరసరావుపేట** రొంపిచర్ల మండల తుంగపాడు వద్ద ప్రమాదవశాత్తు బ్రిడ్జ్ పైన ఉన్న సిమెంట్ పోల్ ను బైకు ఢీకొంది.

.ఘటనలో బైక్ పై వస్తున్న సోనీ ఈవెంట్స్ చెందిన అశ్విని అనే మహిళ మృతి చెందగా మున్నా అనే మరో వ్యక్తికి తీవ్ర గాయాలు అయ్యాయి. క్షతగాత్రుడిని 108 ద్వారా ప్రభుత్వ ఆసుపత్రికి స్థానికులు తరలించారు. సోని ఈవెంట్స్ తరపున రొంపిచర్లలో డ్యాన్స్ ఈవెంట్స్ కి వెళ్లి నరసరావుపేటకి తిరిగి వస్తున్న క్రమంలో ప్రమాదం చోటు చేసుకుంది. మున్నా ది నరసరావుపేట. మృతురాలు అశ్విని ది తెలంగాణకు ( హలియా) చెందిన మహిళగా గుర్తించారు.

# గవర్నర్ వ్యవస్థ అవసరమా.?

కాంగ్రెస్ నాయకులను ఎమ్మెల్సీలుగా చేయడంలో అక్కడి బీజేపీ గవర్నర్ సహకరిస్తారు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా అర్హత లేని వారిని నామినేట్ చేస్తారు. తెలంగాణ విషయానికి వచ్చే సరికి ప్రజా ఉద్యమాల్లో పాల్గొన్న శ్రవణ్, సత్యనారాయణ అనర్హులు అయ్యారని.. ఈ విషయాన్ని ప్రజా క్షేత్రంలోనే తేల్చుకుంటామని కేటీఆర్ స్పష్టం చేశారు. గవర్నర్ కోటా ఎమ్మెల్సీలుగా జాతీయ, రాష్ట్ర స్థాయిలో వివిధ ప్రజా ఉద్యమాల్లో పని చేసిన వారిని మా కేబినెట్ నామినేట్ చేసిందని కేటీఆర్ తెలిపారు. దాసోజు శ్రవణ్ ప్రొఫెసర్. తెలంగాణ ఉద్యమంతో సహా అనేక ఉద్యమాల్లో పాల్గొన్నారు. నాకైతే గ్యారంటీ ఉండే. మేడమ్‌కు మా మీద ఉన్నంత కోపం.. ఆయన మీద ఉండదు ఎందుకంటే ఆయన మంచి ప్రొఫెసర్ అని. మంచివాడు ఆమోదిస్తారని అనుకున్నాం. ఇక సత్యనారాయణ అయితే ఒక ఎరుకల కమ్యూనిటీ నాయకుడు. ట్రేడ్ యూనియన్ నాయకుడిగా జాతీయ స్థాయిలో పని చేశారు. ట్రేడ్ యూనియన్‌లో చేసిన సేవలకు జనరల్ నియోజకవర్గంలో ఆయనను ప్రజలు గెలిపించారు. ఈ ఇద్దరి నేపథ్యాన్ని మనసుతో ఆలోచించి ఉంటే నిర్ణయం ఇలా రాకపోయేదన్నారు.మోదీతో పాటు ఆయన ఏజెంట్లుగా గవర్నర్లు అప్రజాస్వామికంగా ఉన్నారన్నారు. ప్రజాస్వామ్యాన్ని తుంగలో తొక్కేవిధంగా వ్యవహరిస్తున్నారు. రాజకీయాల్లో ఉన్నవారిని ఇలాంటి పదవుల్లోకి తీసుకురావొద్దని లేఖ రాశారు. అంతకంటే హాస్యాస్పదమైన మాట ఇంకోటి లేనేలేదు. ఆమె కూడా రాజకీయ నాయకురాలు. తమిళనాడు బీజేపీ ప్రెసిడెంట్‌గా పని చేశారు. గవర్నర్ అయ్యే ఒక రోజు ముందు వరకు కూడా ఆమె బీజేపీ స్టేట్ ప్రెసిడెంట్. క్రియాశీలక రాజకీయాల్లో ఉన్న వారు గవర్నర్లుగా రాకూడదని సర్కారియా కమిషన్ స్పష్టంగా చెప్పింది అని కేటీఆర్ గుర్తు చేశారు. అన్‌ఫిట్ అనే పదం ఉత్తర్వుల్లో గవర్నర్ వాడారు ఎవరు అన్‌ఫిట్. మీరా.? మోదీనా అని కేటీఆర్ ప్రశ్నించారు. సర్కారియా కమిషన్‌ను తుంగలో తొక్కిన మోదీనా.? తప్పకుండా ప్రజాక్షేత్రంలో తేల్చుకుంటాం. బలహీన వర్గాలకు చెందిన బలమైన గొంతుకలను శాసనమండలికి తీసుకువస్తామంటే మీకేం బాధ.? మంచివారా కాదా విచారించండి. అవును రాజకీయ పార్టీతో సంబంధం ఉంది. గవర్నర్ బీజేపీ నాయకురాలిగా పని చేయడం లేదా.? ఇది తప్పా.? తీవ్రంగా ఖండిస్తున్నాం గవర్నర్ వైఖరిని. తమిళనాడు గవర్నర్ తమిళనాడు పేరును మార్చేస్తారు. ఇంకో గవర్నరేమో సీఎంకు సంబంధం లేకుండా నిర్ణయాలను తీసుకుంటారు. ప్రజల చేత ఎన్నుకోబడిన ప్రభుత్వాలకు ప్రాధాన్యత లేకపోతే ఎలా.? మోదీ ఏజెంట్లది పెత్తనం అయితే ఇదెక్కడి వ్యవస్థ.? అని కేటీఆర్ ప్రశ్నించారు.

## విశాఖకు కార్యాలయాలు తరలింపు సాధ్యమేనా.?

ముఖ్యమంత్రి స్వయంగా ప్రకటన చేస్తారని అన్నారు. అంటే దసరాకు విశాఖ రాజధాని తరలింపు ఇన్ సైడ్ న్యూస్ . కానీ వైసీపీ విశాఖ ఇంచార్జ్ వైవీ సబ్బారెడ్డి మాత్రం కార్యాలయాలు చూస్తున్నామని ప్రకటించారు. కానీ ఇక్కడే చాలా మందికి డౌట్ వస్తోంది. కార్యాలయాలు తరలింపు సాధ్యమేనా.? సుప్రీంకోర్టులో తేలకుండా ఎలా కార్యాలయాలు తరలిస్తారు.?

### విశాఖలో రెడీ అవుతున్న కార్యాలయాలు

రుషికొండలో జరుగుతున్న ముఖ్యమంత్రి క్యాంప్ ఆఫీస్ నిర్మాణ పనుల్ని వేగవంతం చేశారు. ప్రస్తుతం ఇంటీరియర్ పనులు జరుగుతున్నాయి. మరో 15 రోజుల్లో ఈ పనులు పూర్తి కావచ్చు. నిర్మాణాలు పూర్తవడమే ఆలస్యం ముఖ్యమంత్రి జగన్ విశాఖకు మకాం మార్చేందుకు సిద్ధంగా ఉన్నారని తెలుస్తోంది. ఇప్పటికే విశాఖలోని రుషికొండ చుట్టూ భద్రతా వలయాన్ని ఏర్పాటు చేస్తున్నారు. టూరిజం ప్రాజెక్టు చుట్టూ భారీ రక్షణ గోడను 10 అడుగుల ఎత్తులో దాదాపు 8.58 కోట్ల ఖర్చుతో నిర్మించనున్నారు. మరో 4.20 కోట్ల ఖర్చుతో గార్డెనింగ్ టెండర్లు పిలిచారు. ముఖ్యమంత్రి విశాఖ బదిలీ కార్యక్రమంలో భాగంగానే ఇటీవల విశాఖపట్నం పోలీస్ కమీషనరేట్‌ను అడిషనల్ డీజీ కేడర్‌కు అప్‌గ్రేడ్ చేసి రవిశంకర్ అయ్యన్నార్‌ను సీపీగా నియమించారు. శాంతి భద్రతల సమస్య రాకుండా ఈ ఏర్పాట్లు చేశారు. అంటే ముఖ్యమంత్రి జగన్ బదిలీ అయ్యేనాటికి లా అండ్ ఆర్డర్ ఏర్పాట్లు పూర్తి కానున్నాయి.

### కోర్టు తీర్పు అనుకూలంగా రాకుండా రాజధానిని తరలించడం అసాధ్యం

అమరావతి రాజధాని కోసం రైతుల వద్ద తీసుకున్న భూములు, వారితో చేసుకున్న చట్టబద్ధమైన ఒప్పందాలను ఉల్లంఘించి రాజధానిని తరలించడం సాధ్యం కాదని హైకోర్టు చాలా స్పష్టంగా తీర్పు చెప్పింది. దీనిపై చట్టాలు కూడా చేసే అధికారం లేదని రిట్ ఆఫ్ మాండమస్ విధించింది. ఈ అంశంలో సుప్రీంకోర్టులో విచారణ జరుగుతోంది. ఇప్పుడు ప్రతివాదులందరికీ నోటీసులు జారీ చేశారు. . వారి వాదనలు సుప్రీంకోర్టు నిర్ణయం తీసుకుంటుంది. ఈ విచారణ డిసెంబర్‌లో ఉంటుంది. రాజధాని తరలింపు వద్దని హైకోర్టు ఇచ్చిన తీర్పులోని అంశంపైనా స్టే తెచ్చుకుని తరలింపు కోసం సుప్రీంకోర్టు అనుమతి తీసుకుంటే ఏ సమస్యా లేకుండా తరలించుకోవచ్చు. లేకపోతే సాధ్యం కాదని న్యాయనిపుణులు చెబుతున్నారు.

### 29వేల మంది రైతులకు న్యాయంతో ముడిపడి ఉన్న అంశం

రాజధాని అనే విషయంలో రైతులు స్టేక్ హోల్డర్లు కాకపోతే అసలు వివాదం అయ్యేది కాదు. రాజధాని కోసం వారు భూముల్ని ఇచ్చారు. భూముల్ని ఇచ్చినందుకు వారికి కల్పిస్తామన్న ప్రయోజనాలు .. ఇస్తామన్న ప్లాట్లు భవిష్యత్‌పై నమ్మకం కల్పించాల్సి ఉంది. అలా కల్పించకపోతే చట్టం ప్రకారం నష్టపరిహారం చెల్లించాలి. ఈ రైతుల దగ్గర గతంలో ప్రభుత్వం భూసేకరణ చేసి ఉన్నాసమస్య ఉండేది కాదు. రైతులందరికీ నష్టపరిహారం చెల్లించేసి రాజధానిని తరలించేవారు. కానీ భూసమీకరణ చేశారు. అంటే రైతులకు రూపాయి కూడా నష్టపరిహారం ఇవ్వలేదు. అభివృద్ధి ఫలాల్ని అందిస్తామన్నారు. ఇప్పుడు రాజధాని తరలిస్తే రైతులు అన్యాయమైపోతారు. ఇలా తమను సుప్రీంకోర్టు అన్యాయం చేస్తుందని రైతులు కూడా అనుకోవడం లేదు. అందుకే రాజధాని తరలించాలంటే ముందుగా రైతులకు న్యాయం చేయాల్సి ఉంటుంది. కానీ ఇది కూడా అంత తేలికగా జరిగే విషయం కాదనేది నిపుణుల మాట. వ్యక్తిగతంగా సీఎం విశాఖ వెళ్లి క్యాంప్ ఆఫీస్ పెట్టకోవచ్చు. ఎలాంటి అభ్యంతరాలు ఉండవు. కానీ కార్యాలయాలు తరలించడం మాత్రం కష్టమన్న అభిప్రాయం వినిపిస్తోంది.

# ఎందుకింత నిర్లక్ష్యం

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) తెలంగాణలో ఓవైపు రాజకీయాలు రసవత్తరంగా నడుస్తుంటే మరోవైపు గ్రూప్-1 పరీక్ష రద్దు అంశం సంచలనంగా మారింది. అయితే గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షను రద్దు చేస్తూ హైకోర్టు సింగిల్ బెంచ్ తీర్పునివ్వగా తెలంగాణ ప్రభుత్వం దాన్ని సవాలు చేస్తూ డివిజన్ బెంచ్‌ను ఆశ్రయించిన విషయం తెలిసిందే. కాగా దీనిపై హైకోర్టులో ఈ అంశంపై విచారణ జరిగింది.

ఈ క్రమంలో టీఎస్పీఎస్సీపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది. మొన్నటి వరకు పేపర్ లీకేజీ అంశంతో విద్యార్థుల జీవితాలను అయోమయంలో పడితే ఇప్పుడేమో బయోమెట్రిక్ సమస్య అంటూ యువత జీవితాలను ఆడుకుంటున్నారా అంటూ చురకలంటించింది. ఇలా పరీక్షల విషయంలో ఎన్నిసార్లు నిర్లక్ష్యం వహిస్తారంటూ మండిపడింది. నిబంధనలు సరిగ్గా అమలు చేయాల్సిన మీరే వాటిని ఉల్లంఘిస్తే ఎలా అంటూ ఉన్నత న్యాయస్థానం తీవ్ర అసహనం వ్యక్తం చేసింది. ప్రస్తుతం మార్కెట్‌లో ఉద్యోగాలు రాక చాలామంది యువకులు ఆత్మహత్యలు చేసుకుంటున్నారని ఉన్నత న్యాయస్థానం ఆందోళన వ్యక్తం చేసింది. రాజ్యాంగబద్ధ వ్యవస్థ అయ్యి ఉండి పరీక్షల నిర్వహణలో టీఎస్‌పీఎస్సీ పదేపదే విఫలమవుతోందని న్యాయస్థానం మండిపడింది. మొదటిసారి పేపర్ లీకేజీ జరిగిందన్న కారణంతో పరీక్ష రద్దు చేశారని గుర్తు చేసిన ధర్మాసనం అంతపెద్ద విషయం జరిగిన తర్వాత రెండోసారి నిర్వహించే సమయంలో మరింత జాగ్రత్తగా ఉండాల్సింది పోయి మీరు ప్రకటించిన నోటిఫికేషన్‌ను మీరే నిబంధనలు పాటించకుండా నిర్లక్ష్యం వహించటం ఏంటని టీఎస్పీఎస్సీపై హైకోర్టు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసింది.ఇంతకూ గ్రూప్-1 ప్రిలిమ్స్ పరీక్షలో బయోమెట్రిక్ పెట్టకపోవడానికి కారణాలు ఏంటని టీఎస్పీఎస్సీని ధర్మాసనం ప్రశ్నించింది.

కాగా సాంకేతిక లోపం, సమయం లేకపోవటం వల్ల పెట్టలేదని అధికారులు పేర్కొన్నారు. కానిస్టేబుల్ పరీక్షలు, మిగతా అన్ని పరీక్షల్లో అమలు సాధ్యమవుతున్నప్పుడు ఈ పరీక్షలో అమలు చేయటానికి ఇబ్బంది ఏంటని పిటిషనర్ తరఫు న్యాయవాదులు అభ్యంతరం వ్యక్తం చేశారు. దీంతో గ్రూప్-1 పరీక్షలో బయోమెట్రిక్ అమలు చేయకపోవటానికి కారణాలు అలా అమలు చేసిన మిగితా పరీక్షలు వివరాలు సమర్పించాలని ధర్మాసనం ఆదేశించింది. నిరుద్యోగుల్లో విశ్వసనీయత పెంచాల్సిన బాధ్యత బోర్డుపై ఉందని తెలిపింది. టీఎస్పీఎస్సీ బోర్డు నిర్లక్ష్యంతో అభ్యర్థుల భవిష్యతు, క్రెడిబిలిటీ ప్రశ్నార్థకంగా మారిందని హైకోర్టు వ్యాఖ్యానించింది.

# వినాయక ఊరేగింపులో
# మంత్రి సిదిరి అప్పలరాజు డాన్స్

**శ్రీకాకుళం** వినాయక నిమజ్జన ఊరేగింపులో మంత్రి సిదిరి అప్పలరాజు స్టెప్పులు వేశారు. శ్రీకాకుళం జిల్లా పలాస కాశీ బుగ్గ మున్సిపాలిటీ పరిధిలో జీఎంఈ కాలనీలో నిర్వహించిన గణేశుడి ఊరేగింపులో మంత్రి పాల్గొన్నారు.తన భార్య, పిల్లలతో కలిసి డీజే పాటలకు ఉత్సాహంగా డాన్సులు వేశారు.

# ఇప్పటివరకు ఒక లెక్క..ఇక నుంచి ఓ లెక్క

నిర్వహించారు. ఈ సమావేశంలో పార్టీ నేతలకు కీలక సూచనలు చేశారు. ఇప్పటివరకు చేసిన కార్యక్రమాలు ఒక ఎత్తు రాబోయే కాలంలో చేపట్టే కార్యక్రమాలు మరో ఎత్తు అని నేతలకు జగన్ సూచించారు. వచ్చే 6 నెలలు ఎలా పనిచేస్తామన్నది చాలా ముఖ్యమని గేర్ మార్చాల్సిన సమయం వచ్చేసిందని దిశానిర్దేశం చేశారు. పార్టీ పట్ల, ప్రభుత్వం పట్ల క్షేత్రస్థాయిలో సానుకూల పరిస్థితులు ఉన్నాయన్నారు. ఇదే ఆత్మవిశ్వాసంతో ముందుకు వెళ్లాలని సూచించారు. ఇక నుంచి నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉండాలని జగన్ సూచించారు. మనమంతా ఒక కుటుంబంలోని సభ్యులమేనన్న జగన్ అసెంబ్లీ నియోజకవర్గాల్లో విభేదాలు లేకుండా చూసుకోవాలని సూచించారు. టికెట్ల విషయంలో తన నిర్ణయాన్ని అందరూ స్వాగతించాలని జగన్ కోరారు. కొందరికి టికెట్లు ఇవ్వొచ్చు మరికొందరికి ఇవ్వకపోవచ్చన్న జగన్ టికెట్లు ఇవ్వనంత మాత్రాన నిరాశ చెందొద్దని తెలిపారు. టికెట్లు రాని వారికి మరో అవకాశం కల్పిస్తామని చెప్పుకొచ్చారు. టికెట్ ఇవ్వనంత మాత్రాన వాళ్లు నా వాళ్లు కాకుండాపోరని తెలిపారు. నాయకునితో పాటు పార్టీ మీద నమ్మకం ఉండాలన్నారు. చివరి దశ సర్వేలు జరుగుతాయని వాటి ప్రకారం ప్రజల్లో ఎవరికి మంచి అభిప్రాయం ఉంటే వాళ్లకే టికెట్లు వస్తాయన్నారు. అందరూ ప్రజలతో మమేకం కావాలన్నారు జగన్.మరోవైపు రానున్న రోజుల్లో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం, వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాలు చేపట్టనున్నట్టు సీఎం ప్రకటించారు. జగనన్న సురక్ష కార్యక్రమం వల్ల ప్రజల్లో మంచి ఆదరణ వచ్చిందన్న జగన్ దాదాపు 98 లక్షల సర్టిఫికెట్లు ఇచ్చామన్నారు. కాగా ఇప్పుడు ఆరోగ్య సురక్ష చేపడుతున్నామని తెలిపారు. ఆరోగ్యపరంగా ప్రతి ఇంటిని జల్లెడ పడతామని ఉచితంగా పరీక్షలు చేయటమే కాకుండా మందులు కూడా ఇస్తామన్నారు. అవసరమమైన వారికి మెరుగైన చికిత్సలు కూడా అందిస్తామన్నారు. విలేజ్ క్లినిక్, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో చేయూతనిస్తామన్నారు. ఈ కార్యక్రమాన్ని మొత్తం 5 దశల్లో జగనన్న సురక్ష కార్యక్రమం నిర్వహించనున్నట్టు సీఎం తెలిపారు. తొలి దశలో వాలంటీర్లు, గృహ సారథులు ప్రతి ఇంటికి వెళ్లి ఆరోగ్య సురక్ష కార్యక్రమం గురించి వివరిస్తారని చెప్పుకొచ్చారు. ఇక రెండో దశలో ఏఎన్ఎంలు, సీహెచ్ఓలు, ఆశా వర్కర్లు ఇంటింటికి వెళ్లి పరీక్షలు చేస్తారన్నారు. మూడో దశలో వాలంటీర్లు, గృహ సారథులు ప్రజా ప్రతినిధులు క్యాంపు వివరాలు తెలియజేస్తారని తెలిపారు. నాలుగో దశలో గ్రామాల్లో క్యాంపులు ఏర్పాటు చేస్తామన్నారు. ఇక ఐదో దశలో అనారోగ్యంతో ఉన్న వారిని గుర్తించి వారికి నయం అయ్యే వరకు మెరుగైనా చికిత్సలు అందిస్తామని సీఎం వివరించారు.

# 6 నెలల్లో రిటర్న్ గిఫ్ట్ పక్కా ఇస్తా

చేశామని, ప్రభుత్వానికి సమాచారం ఇచ్చామని.. క్లియరెన్స్ వస్తే పాదయాత్ర మొదలు అవుతుందని ప్రకటించారు.

### ఢిల్లీకి వచ్చి అరెస్ట్ చేయలేరా.?

తాను ఢిల్లీలో దాక్కున్నానని ఫేక్ ప్రాపగాండా చేస్తున్న వైసీపీ పెట్టించిన తప్పుడు కేసులో సత్తా ఉంటే ఢిల్లీ వచ్చి అరెస్టు చేయొచ్చు కదా అని ప్రశ్నించారు. దీంతోనే ఇది తప్పుడు కేసు అని తేలిపోయిందన్నారు. మా నాయకుడిని తప్పుడు కేసులో అరెస్టు చేసిన తరువాత న్యాయపోరాటంలో భాగంగా ఢిల్లీలో ఉండి న్యాయవాదులతో మాట్లాడుతున్నానని వివరించారు. ఏపీలో వైకాపా అరాచక పాలనని జాతీయ పార్టీల దృష్టికి తీసుకెళ్లానన్నారు. భవిష్యత్తు గ్యారెంటీ,యువగళం, వారాహి యాత్రలతో తాము ప్రజల్లోకి వెళ్లకూడదనే వైసీపీ వ్యూహంలో భాగంగానే ఈ తప్పుడు కేసులు, అక్రమ అరెస్టులు చేస్తున్నారని లోకేష్ మండిపడ్డారు. తాము ఏ తప్పు చేయలేదని,న్యాయపోరాటం చేస్తున్నామన్నారు. ప్రజల ముందు అన్ని వాస్తవాలు ఉంచామని, స్కాంలు అని ఆరోపిస్తున్న వైకాపా సర్కారు దగ్గర కనీస ఆధారాలు లేవని, చంద్రబాబుని ఆధారాలు అడుక్కుంటున్నారని ఎద్దేవ చేశారు. వైకాపా కుట్రపూరితంగా బనాయిస్తున్న ఏ ఒక్క కేసులో ఒక్క పైసా తనకు, తన కుటుంబం, తన ఫ్రెండ్స్ కి రాలేదని తేల్చి చెప్పారు.

### శాంతియుతంగానే చంద్రబాబుకు మద్దతు

అక్రమ కేసులో అరెస్టు అయిన చంద్రబాబుకి ప్రపంచవ్యాప్తంగా ఉన్న అభిమానులు సంఘీభావం ప్రకటిస్తున్నారని తెలిపారు. ప్రపంచంలో ఎక్కడున్నా తెలుగువారంతా ప్రశాంతంగా ఉన్నారని, శాంతియుతంగా తమ నిరసన తెలుపుతున్నారని పేర్కొన్నారు. చంద్రబాబు జ్యూడీషియల్ రిమాండ్ వెళ్తున్నప్పుడే ప్రభుత్వ-ప్రైవేటు ఆస్తులకి ఎటువంటి నష్టం కలగకుండా ప్రజాస్వామ్యబద్ధంగా నిరసనలు తెలపాలని మాకు ఆదేశాలు ఇచ్చారని, ప్రపంచవ్యాప్తంగా తెలుగువారంతా తమ నాయకుడు నేర్పిన క్రమశిక్షణని ఫాలో అవుతూనే శాంతియుతంగా నిరసన తెలుపుతున్నారని చెప్పారు.

# జోష్ లో కాంగ్రెస్,సప్పుడు లేని బీజేపీ

అవుతున్నాయి. కేసీఆర్ కుటుంబం స్టైల్ లోనే కౌంటర్లు ఇవ్వడంతో సోషల్ మీడియాలో మంచి ఫాలోయింగ్ సంపాదించుకున్నారు. కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి అలా కాదు కదా హుందాగా మాట్లాడుతారు. అది మాస్ జనాలకు అంతగా ఎక్కట్లేదు. ఇదో పెద్ద మైనస్ గా చెప్పుకోవచ్చు. చేరికల విషయానికొస్తే ఎమ్మెల్యే పదవులకు రాజీనామా చేసి వచ్చిన కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, ఈటల రాజేందర్ తప్ప పెద్ద నాయకులు ఎవరూ బీజేపీలో చేరలేదు. మరోవైపు కాంగ్రెస్ లో మాజీ మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ఎమ్మెల్యే మైనంపల్లి హనుమంతురావు వంటి లీడర్లు చేరుతున్నారు. దీంతో కాంగ్రెస్ లో సరికొత్త జోష్ వచ్చింది. 6 గ్యారెంటీ పథకాలతో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన మ్యానిఫెస్టో కు జనాల్లో మంచి స్పందన వస్తోంది. ఇప్పటి వరకు జేపీ నుంచి అలాంటి ప్రకటనల ఊసే లేదు.కాంగ్రెస్ పార్టీ క్షేత్రస్థాయిలో బలంగా ఉంది. ఎమ్మెల్యే అభ్యర్థిత్వానికి 50వేలు పెట్టి నమోదు చేసుకోమంటే ఎగబడి మరీ 1000 మంది అప్లై చేశారు. దీనిని బట్టే చెప్పొచ్చు అక్కడ ఎంత పోటీ ఉందో త్వరలోనే 70 మందితో ఫస్ట్ లిస్ట్ విడుదల చేయడానికి సిద్ధంగా ఉంది కాంగ్రెస్ పార్టీ. బీజేపీ మాత్రం ఫ్రీగా అప్లై చేసుకోమని చెప్పినప్పటికీ 50కిపైగా స్థానాల్లో బలమైన అభ్యర్థులు కానరావడం లేదని సర్వేలు అభిప్రాయపడుతున్నాయి. ఎక్కడి నుంచి ఛాన్స్ వస్తుందో తమకే క్లారిటీ లేక కొందరు మూడు, నాలుగు స్థానాల నుంచి దరఖాస్తు చేసుకున్నారు. బీజేపీలో ఇమడలేని కొందరు నేతలు కాంగ్రెస్ లో చేరడానికి సిద్ధమవుతున్నారనే ప్రచారం జరుగుతోంది. ఇది కాక లిక్కర్ కేసులో కవితపై బీజేపీ పెద్దలు సైలెంట్ గా ఉండటం ఇతర అంశాల కారణంగా బీజేపీ - బీఆర్ఎస్ దోస్తులు అనే భావన కూడా ఓ వర్గంలో ఉంది. ఇలా ఎటు చూసినా గత 2 నెలల్లో బీజేపీ కంటే కాంగ్రెస్ గ్రాఫ్ ఎక్కువగా కనిపిస్తోంది. కాంగ్రెస్ కనుక ఇదే జోష్ కొనసాగిస్తే తెలంగాణలో బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయం అన్న భావన కాంగ్రెస్ పై పడుతుందని రాజకీయ విశ్లేషకులు అంచనా వేస్తున్నారు. మరీ ఈ నెగెటివిటీని దాటుకుని బీజేపీ ఎలా ముందడుగు వేస్తుందన్నది ఇక్కడ వినపడుతోన్న ప్రశ్న. రాష్ట్రంలో బీఆర్ఎస్ కు ప్రత్యామ్నాయం తామేనన్న బీజేపీ ఏ నిర్ణయాలు తీసుకుంటుంది, ఏ హామీలు ఇస్తుందనేది ఆసక్తికరంగా మారింది. అభ్యర్థుల జాబితా విడుదలయ్యాక బీజేపీ నేతల్లో ప్రచారంలో దూసుకెళ్తారా తెలియాలంటే మరికొన్ని రోజులు వేచి చూడాల్సిందే.

# బిఆర్ఎస్ పార్టీ నుంచి 65 కుటుంబాలు హస్తం గూటికి

**పినపాక** పినపాక మండలం ముకుందాపురం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ వరంగల్ రైతు,హైదరాబాద్ యూత్, చేవెళ్ల ఎస్సీఎస్టీ డిక్లరేషన్స్ 6 గ్యారెంటీ కార్డ్స్ కి ఆకర్షితులై బిఆర్ఎస్ పార్టీ నుంచి 65 కుటుంబాలు హస్తం గూటికి చేరారు. ఈ సందర్భంగా వారికి కండువా కప్పి పార్టీలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పినపాక నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు పాయం వెంకటేశ్వర్లు ఆహ్వానించారు. .

,ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి పాయం మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి రెండు సార్లు వచ్చినా ప్రజలకు అభివృద్ధి జరగలేదు వాళ్ళతో తిరిగే బడా బాబులకే అభివృద్ధి జరిగింది అని అన్నారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పేరం వెంకటేశ్వరరావు, పరిమి వెంకటేశ్వరరావు, కొడాలి కృష్ణ, కొమరం రాములు,గుడిబండి మధుసూదన్ రెడ్డి,దాట్ల రాజేష్, పడాల రాము,ఆవుల సునీల్,బెక్కం నర్సింహారావు, బెడదా నరేందర్, పొనగోటి చందార్ రావు, జర్పుల రాము,సాగర్ రెడ్డి,పోలిశెట్టి శ్రీను, అబ్దుల్ హమీద్,బూర రవి,సోడే కృష్ణ, సామెల్, దుగ్గిరాల లక్ష్మణ్, మద్దెల సమ్మయ్య, నవ్వతి శ్రీను, పడిగా వీరబాబు,సోడే కృష్ణ, బండారి సాంబయ్య, అరె నవీన్, తోలేం అర్జున్,సుతారి నాగేశ్వరావు,పండ రమేష్, కొర్స కిరణ్,కోడెం శివ,తదితరులు పాల్గొన్నారు.

# టీపీసీసీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి సమక్షంలో చేరికలు

**హైదరాబాద్** నాగర్ కర్నూల్ నియోజకవర్గానికి చెందిన పలువురు బీఆరెస్ నుంచి కాంగ్రెస్ లో చేరారు. వీళ్లందరికి టీపీసీసీ ఛీఫ్ రేవంత్ రెడ్డి తన నివాసంలో కండూవా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. వైస్ ఎంపీపీ నిర్మల, ఎంపీటీసీలు కృష్ణయ్య, శ్రీను, రాజు, మల్లయ్య, మాజీ ఎంపీటీసీలు రమణారావు, శాంతయ్య, సర్పంచ్ స్వామి, ఉపసర్పంచ్ భగవంత్ గౌడ్, ఖంఅూ డైరెక్టర్లు రామచంద్ర రావు, తిరుపతయ్య, మాజీ సర్పంచులు నర్సింహా, బుచ్చన్న, కుర్మయ్య, కౌన్సిలర్ శ్రీనివాసులు, ఇతర కార్యకర్తలు కాంగ్రెస్ లో చేరారు.

# ఒక హీరో నన్ను వేధించాడు



టాలెంటెడ్ నటి నిత్యా మీనన్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన అవసరం లేదు. అలా మొదలైంది సినిమాతో తెలుగుతెరకు పరిచయమైంది నిత్యా. మొదటి సినిమాతో భారీ హిట్ ను అందుకొని వరుస సినిమాలతో స్టార్ హీరోయిన్ గా కొనసాగింది. గ్లామర్, అందాల ఆరబోత లేకుండా స్టార్లు అవలేరని అనుకుంటున్నా జనరేషన్ లో అవేమి లేకుండానే.. స్టార్ హీరోయిన్ గా ఎదిగి అందరి మన్ననలు పొందింది. ఇక తెలుగు లోనే కాకుండా తమిళ్ లో కూడా మంచి మంచి సినిమాల్లో నటిస్తూ గుర్తింపు తెచ్చుకుంటున్న నిత్యా.. ప్రస్తుతం కుమారి శ్రీమతి అనే వెబ్ సిరీస్ లో నటించింది. గోమతేష్ ఉపాధ్యాయే దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సిరీస్ సెప్టెంబర్ 28 నుంచి అమెజాన్ లో స్ట్రీమింగ్ కానుంది. ఇప్పటికే ఈ సిరీస్ నుంచి రిలీజైన పోస్టర్స్, ట్రైలర్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకున్నాయి. ఇక ఈ సిరీస్ ను స్వప్న సినిమాస్ బ్యానర్ పై స్వప్న దత్ నిర్మించడం విశేషం. రిలీజ్ డేట్ దగ్గరపడుతుండటంతో ప్రమోషన్స్ మొదలుపెట్టిన చిత్రబృందం.. వరుస ప్రెస్ మీట్లు, ఇంటర్వ్యూలు ఇస్తూ సినిమాపై ఆసక్తిని రేకెత్తిస్తున్నారు. ఇక తాజాగా ఒక ఇంటర్వ్యూలో నిత్యామీనన్ .. కోలీవుడ్ హీరో తనను వేధించాడని చెప్పడం నెట్టింట హాట్ టాపిక్ గా మారింది. " కోలీవుడ్ స్టార్ హీరో నన్ను వేధించాడు.. తమిళ్ ఇండస్ట్రీ వలన నేను చాలా ఇబ్బందులను ఎదుర్కొన్నాను" అని చెప్పింది. దీంతో నిత్యాను వేధించిన ఆ హీరో ఎవరు అంటూ అభిమానులు ఆరాలు తీసుకున్నారు. విజయ్, ధనుష్, సూర్య, రాఘవ లారెన్స్, విక్రమ్ తో నిత్యా నటించింది. మరి ఇందులో ఏ హీరో గురించి నిత్యా ఇలాంటి వ్యాఖ్యలు చేసిందో అనేది తెలియాల్సి ఉంది.

# బోల్డ్ అంటూ ఎంట్రీ ఇచ్చి ఆకట్టుకుంది



బిగ్ బాస్ గేమ్ షో ద్వారా చాలా మంది అందాల భామలు క్రేజ్ తెచ్చుకున్న విషయం తెలిసిందే. వారిలో అరియనా ఒకరు. ఈ అందాల భామ నేను చాలా బోల్డ్ అంటూ హౌస్ లోకి ఎంట్రీ ఇచ్చి ప్రేక్షకులను బాగానే ఆకట్టుకుంది. ఐ యామ్ బోల్డ్ అంటూ అదిరిపోయే ప్రోమోతో బిగ్ బాస్ హౌస్ లోకి ఎంట్రీ ఇచ్చిన అరియనా.. తనదైన గేమ్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. హౌస్ లో గ్లామర్ షో తోపాటు స్ట్రాటజీతో గేమ్ ఆది ప్రేక్షకులను మెప్పించింది. బిగ్ బాస్ గేమ్ షో ద్వారా చాలా మంది అందాల భామలు క్రేజ్ తెచ్చుకున్న విషయం తెలిసిందే. వారిలో అరియనా ఒకరు. ఈ అందాల భామ నేను చాలా బోల్డ్ అంటూ హౌస్ లోకి ఎంట్రీ ఇచ్చి ప్రేక్షకులను బాగానే ఆకట్టుకుంది. ఐ యామ్ బోల్డ్ అంటూ అదిరిపోయే ప్రోమోతో బిగ్ బాస్ హౌస్ లోకి ఎంట్రీ ఇచ్చిన అరియనా.. తనదైన గేమ్ తో ప్రేక్షకులను ఆకట్టుకుంది. హౌస్ లో గ్లామర్ షో తోపాటు స్ట్రాటజీతో గేమ్ ఆది ప్రేక్షకులను మెప్పించింది. బిగ్ బాస్ తర్వాత ఆమె సంచలన దర్శకుడు అర్జీవితో బోల్డ్ ఇంటర్వ్యూ చేసి మరింత పాపులారిటీ తెచ్చుకుంది.

ఆతర్వాత కూడా పలు టీవీ షోల్లో ఈ అమ్మడు సందడి చేసింది. బిగ్ బాస్ తర్వాత ఛాన్స్ లతో అరియనా బిజీ అవుతుందని అంతా అనుకున్నారు. కానీ ఈ అమ్మడికి ఆశించిన స్థాయిలో అవస్కలు రాలేదు. కానీ సోషల్ మీడియాలో మాత్రం ఓ రేంజ్ లో అందాలు ఆరబోస్తుంది. అందాల హద్దులు చెరిపేస్తూ అరియనా షేర్ చేస్తున్న ఫోటోలు వైరల్ అబుతున్నాయి. నిన్నమొన్నటి వరకు సన్నతీగలా ఉన్న అరియనా ఇప్పుడు బొద్దుగా మారింది. అయినా కూడా తన అందాలతో మత్తెక్కిస్తోంది అరియనా.

# సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టనుంది



శ్రీలీల అప్పుడే సెకండ్ ఇన్నింగ్స్ మొదలు పెట్టబోతున్నారా.. అదేంటి మొన్నే కదా ఇండస్ట్రీకి వచ్చింది.. ఇంకా ఫస్ట్ ఇన్నింగ్స్‌లోనే ఉంటే అప్పుడే సెకండ్ ఇన్నింగ్స్ ఏంటి అనుకుంటున్నారా.. ఇక్కడే అసలు ట్విస్ట్ ఉంది. రెండేళ్లుగా వరస లు చేస్తూ బిజీగా ఉన్న ఈ బ్యూటీ.. తాజాగా సెకండ్ రౌండ్ షురూ చేస్తున్నారు. మరి ఈ ముచ్చట్లేంటి.. ఈ రెండో రౌండ్‌లో మొదటి హీరో ఎవరు.. ఇండస్ట్రీకి హీరోయిన్ల కరువు భీభత్సంగా ఉన్న సమయంలో వచ్చారు శ్రీలీల. పెళ్లి సందడితో ఎంట్రీ ఇచ్చిన ఈ బ్యూటీ.. ధమాకాతో స్టార్ అయిపోయారు. అప్పట్నుంచి వెనక్కి తిరిగి చూడాల్సిన అవసరమే లేకుండా పోయింది. ప్రస్తుతం ఈమె నటించిన స్కంద సెప్టెంబర్ 28న విడుదల కానుంది.. అలాగే అక్టోబర్‌లో భగవంత్ కేసరి.. నవంబర్‌లో ఆదికేశవ.. డిసెంబర్‌లో ఎక్స్‌ట్రా ఆర్డినరీ మ్యాన్ రానున్నాయి. రెండేళ్లుగా ఒప్పుకున్న లన్నీ ఒక్కొక్కటిగా పూర్తి చేస్తున్నారు శ్రీలీల. ఈ గ్యాప్‌లో కొన్ని ప్రాజెక్ట్స్ వదిలేసుకున్నారు కూడా. ప్రస్తుతం గుంటూరు కారం, ఉస్తాద్ భగత్ సింగ్, అనగనగా ఒక రాజు లకు శ్రీలీల డేట్స్ ఇచ్చారు. విజయ్ దేవరకొండ, గౌతమ్ తిన్ననూరితో పాటు రవితేజ కొత్త లు కూడా ఈమె డేట్స్ కుదరక వదిలేసినట్లు ప్రచారం జరుగుతుంది. పాత ప్రాజెక్ట్స్ అన్నీ దాదాపు చివరిదశకు వచ్చేయడంతో.. కొత్త లపై ఫోకస్ చేసారు శ్రీలీల. ఈ క్రమంలోనే ప్రభాస్, హను రాఘవపూడి కాంబినేషన్‌లో సెకండ్ వరల్డ్ వార్ నేపథ్యంలో రాబోతున్న లవ్ స్టోరీలో శ్రీలీలను తీసుకోవాలని చూస్తున్నారు. మొత్తానికి ఫస్ట్ రౌండ్‌లో మహేష్, పవన్‌లను కవర్ చేసిన శ్రీలీల.. రెండో రౌండ్‌ను ప్రభాస్‌తో మొదలు పెట్టారు. ఈ సారి చరణ్, తారక్, బన్నీతోనూ ఈమె నటిస్తారేమో చూడాలిక.

# బాలీవుడ్‌ని భయపెట్టే పనిలో ఉన్నాడు




అర్జున్ రెడ్డి సినిమాతో టాలీవుడ్ లోకి గ్రాండ్ ఎంట్రీ ఇచ్చాడు డైరెక్టర్ సందీప్ రెడ్డి వంగ. రామ్ గోపాల్ వర్మ తర్వాత ఆ స్థాయి ఇంపాక్ట్ మొదటి సినిమాకే ఇచ్చిన వన్ అండ్ ఓన్లీ డైరెక్టర్ గా సందీప్ రెడ్డి వంగ పేరు తెచ్చుకున్నాడు. ఇదే మూవీని హిందీలో కబీర్ సింగ్ గా తీసి అక్కడ కూడా హిట్ కొట్టాడు సందీప్. కబీర్ సింగ్ ని చూసిన కొంతమంది ఇంటలెక్చువల్స్ సినిమా చాలా వయొలెంట్ గా ఉందంటూ కామెంట్స్ చేసారు. సోషల్ మీడియాలో వేదికగా కూడా కొంతమంది సెలబ్రిటీస్ కబీర్ సింగ్ సినిమా వయొలెంట్ గా ఉందంటూ కామెంట్స్ చేసారు. ఈ కామెంట్స్ సందీప్ రెడ్డి వంగ వరకూ వెళ్లడంతో 'కబీర్ సింగ్ సినిమాని వయొలెంట్ ఫిల్మ్ అంటున్నారు కదా అసలు వయొలెన్స్ అంటే ఎలా ఉంటుందో నా నెక్ట్స్ సినిమాలో చూపిస్తానని' స్ట్రెయిట్ గా చెప్పేసాడు. ఈ కామెంట్స్ విన్న వాళ్లు సందీప్ ఏదో క్యాజువల్ చెప్పాడు అనుకున్నారు కానీ అనిమల్ సినిమా ప్రమోషనల్ కంటెంట్ చూసిన తర్వాత మాత్రం సందీప్ ఊరికే చెప్పలేదు, బాలీవుడ్ కి బొమ్మ చూపించబోతున్నాడు అనే విషయం అర్థమవుతుంది. అనిమల్ గ్లిమ్స్ తోనే ఈ విషయం క్లియర్ గా అర్థం అయ్యేలా చేసిన సందీప్ రెడ్డి వంగ, లేటెస్ట్ గా క్యారెక్టర్స్ ని ఇంట్రడ్యూస్ చేస్తూ పోస్టర్స్ వదులుతూ ఉన్నాడు. ఇప్పటికే అనిల్ కపూర్, రష్మికల పోస్టర్స్ వదిలిన సందీప్, లేటెస్ట్ గా అనిమల్ విలన్ బాబీ డియోల్ పోస్టర్ ని రివీల్ చేసాడు. అనిమల్ కి విలన్ అంటే అనిమల్ కన్నా భయంకరంగా ఉండాలి అనుకున్నారో లేక బాబీ డియోల్ క్యారెక్టర్ నుంచే అనిమల్ టైటిల్ వచ్చిందో ఏమో కానీ అనిమల్ పోస్టర్ లో బాబీ డియోల్ బ్లడ్ షెడ్ లో మోస్ట్ వయొలెంట్ మెన్ గా కనిపిస్తున్నాడు. పోస్టర్స్ కే ఇలా ఉంటే నవంబర్ 28న రిలీజ్ కానున్న అనిమల్ టీజర్ తో సందీప్ రెడ్డి వంగ ఇంకెలాంటి సెన్సేషన్ క్రియేట్ చేస్తాడో చూడాలి.

# తెగ ఎంజాయ్ చేస్తోన్న శ్రియ

టాలీవుడ్ లో ఒకప్పుడు రాణించిన భామల్లో శ్రియ ఒకరు. 2001 ఏడాదిలో ఇష్టం తో హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఈ ముద్దగుమ్మ. ఆతర్వాత వరుసగా లు చేస్తూ ఆకట్టుకుంది.ఆ తర్వాత చెన్నకేశవరెడ్డి, సంతోషం, ఠాగూర్ లతో సూపర్ హిట్స్ అందుకుంది. దాంతో ఈ చిన్నదానికి వరుస అవకాశాలు క్యూ కట్టాయి. టాలీవుడ్ లో ఒకప్పుడు రాణించిన భామల్లో శ్రియ ఒకరు. 2001 ఏడాదిలో ఇష్టం తో హీరోయిన్ గా పరిచయం అయ్యింది ఈ ముద్దగుమ్మ. ఆతర్వాత వరుసగా లు చేస్తూ ఆకట్టుకుంది. ఆ తర్వాత చెన్నకేశవరెడ్డి, సంతోషం, ఠాగూర్ లతో సూపర్ హిట్స్ అందుకుంది. దాంతో ఈ చిన్నదానికి వరుస అవకాశాలు క్యూ కట్టాయి. తెలుగుతో పాటు తమిళ్ లోనూ లు చేస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంది. దాదాపు స్టార్



హీరోలందరి సరసన శ్రియ నటించి మెప్పించింది. కేవలం నటనతోనే కాదు గ్లామర్ షో తోనూ అదరగొట్టింది శ్రియ. అలాగే బాలీవుడ్ లోనూ లు చేసింది ఈ చిన్నది. ఇప్పటికి కూడా ల్లో అవకాశాలు అందుకుంటుంది. వయసు పెరుగుతున్నా కూడా తరగని అందంతో కుర్రాళ్లను కట్టిపడేస్తుంది. సోషల్ మీడియాలో ఈ అమ్మడు షేర్ చేసే ఫోటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. తాజాగా ఈ అమ్మడు మరోసారి అందాలు ఆరబోస్తూ ఫోటోలు షేర్ చేసింది.

# రిపోర్టర్‌కి షాకిచ్చిన కలర్స్ స్వాతి



పదహారణాల అచ్చ తెలుగు అమ్మాయి స్వాతి రెడ్డి తెలుగు బుల్లితెరపై చేసిన టాక్ షో 'కలర్స్' పేరునే ఇంటి పేరుగా మార్చుకుంది. ఆ తర్వాత సినిమాల్లో హీరోయిన్ గా అవకాశాలు కూడా అందుకుని వెండితెరపైనా సత్తా చాటారు. తర్వాత పెళ్లి చేసుకుని విదేశాలకి వెళ్లిపోయిన ఆమె సినిమాల్లో రీ ఎంట్రీ ఇచ్చారు. నిజానికి 'కలర్స్' స్వాతి వివాహం 2018లో వికాస్ వాసు అనే కేరళకు చెందిన పైలట్ తో జరిగింది. వివాహమై విదేశాలకి వెళ్ళాక  రెండు మూడుసార్లు మాత్రమే మీడియా ముందుకు వచ్చిన ఆమె భర్త నుంచి విడాకులు తీసుకున్నారని, అందువల్ల మళ్ళీ సినిమాల్లో బిజీ కావాలని ఆమె ప్రయత్నాలు చేస్తున్నారని ప్రచారం జరుగుతోంది. ఈ ఏడాది 'మంత్ ఆఫ్ మధు' అనే సినిమా విడుదల కానుంది. 'మంత్ ఆఫ్ మధు' సినిమాలో నవీన్ చంద్రకు జోడీగా ఆమె నటించారు.

ఈ రోజు సినిమా ట్రైలర్ ను సాయి ధరమ్ తేజ్ విడుదల చేశారు. ఈ సందర్భంగా సినిమా యూనిట్ నిర్వహించిన క్వశ్చన్ అండ్ ఆన్సర్ కార్యక్రమంలో విడాకులకు సంబంధించిన ప్రశ్న స్వాతికి ఎదురైంది. అయితే ఆమె తెలివిగా "ఈ కార్యక్రమానికి, ఆ ప్రశ్నకు సంబంధం లేదు, అది అనవసరం అని నా అభిప్రాయం అందుకే నేను సమాధానం చెప్పను" అని స్వాతి స్పందించారు. నవీన్ చంద్ర హీరోగా 'మంత్ ఆఫ్ మధు' సినిమాను శ్రీకాంత్ నాగోటి దర్శకత్వంలో క్రిష్వి ప్రొడక్షన్స్, హ్యాండ్ పిక్డ్ స్టోరీస్ బ్యానర్స్‌పై యశ్వంత్ ములుకుట్ల ఈ నిర్మిస్తున్నారు.

ఒక విషయాన్ని జనం ఏ కోణంలో చూస్తున్నారనే దానిపైనే 'మంత్ ఆఫ్ మధు' చిత్రాన్ని తెరకెక్కించినట్లు ట్రైలర్ ను చూస్తే అర్థమవుతుంది. కలర్స్ స్వాతి గృహిణి పాత్రలో నటించగా విపరీతమైన భావోద్వేగాలున్న తాగుబోతు భర్త పాత్రలో నవీన్ చంద్ర కనిపిస్తున్నారు. ఇక ఈ సినిమాలో శ్రేయా నవేలీ, హర్ష చెముడు కీలక పాత్రల్లో నటించగా అచ్చు రాజమణి సంగీతాన్ని అందించారు.

# మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ దక్కేది ఎవరికి..?

- మేడ్చల్ కాంగ్రెస్‌లో బగ్గు మంటున్న విభేదాలు, టికెట్ల పంచాయితీ షురూ
- టికెట్టు నాదంటే నాదంటూ ఎవరికి వారు ప్రచారాలు
- తీన్మార్ మల్లన్న మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్ నాదే అంటూ తన సొంత యూట్యూబ్ ఛానల్ లో ప్రచారాలు
- మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ నక్క ప్రభాకర్ గౌడ్ కి ఇవ్వాలని మైనంపల్లి హనుమంతు రావు షరతులు

**మేడ్చల్ (ప్రశ్న న్యూస్)** మేడ్చల్ నియోజకవర్గం హైదరాబాద్ శివారులో ఉన్న కీలక నియోజకవర్గం ఈ నియోజకవర్గానికి ఎంతో చరిత్ర ఉన్నది. మాజీ ముఖ్యమంత్రి మర్రి చెన్నారెడ్డి ఇక్కడి నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు. తెలుగుదేశంలో కీలక నాయకుడు దేవేందర్ గౌడ్ వరుసగా మూడు సార్లు గెలిచారు. ఇక మల్లారెడ్డి తొలి సారి అసెంబ్లీకి అగుడుపెట్టింది ఈ నియోజకవర్గం నుంచే కావడం గమనార్హం. ఆయన ఎమ్మెల్యేగా గెలవడమే కాకుండా.. ఏకంగా మంత్రి అయ్యారు. 2014, 2018లో వరుసగా బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థులే గెలుస్తూ వచ్చారు. అంతకు ముందు 2009లో కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి కాంగ్రెస్ పార్టీ నుంచి పోటీ చేసి గెలిచారు.

### మేడ్చల్ నియోజకవర్గం లో మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంకు ఉన్నది

మేడ్చల్ నియోజకవర్గంలో మొదటి నుంచి కాంగ్రెస్ పార్టీకి బలమైన ఓటు బ్యాంకు ఉన్నది. ఆ తర్వాత తెలుగు దేశం ఈ నియోజకవర్గంలో పాతుకొని పోయింది. తెలంగాణ ఏర్పడిన తర్వాత మాత్రం బీఆర్ఎస్‌దే రెండు సార్లు పై చేయి అయ్యింది. ఈ సారి కాంగ్రెస్ పార్టీ ఎలాగైనా మేడ్చల్ సీటును తమ ఖాతాలో వేసుకోవాలని భావిస్తున్నది. మంత్రి మల్లారెడ్డి మీద ఇటీవల క్షేత్ర స్థాయిలో కాస్త వ్యతిరేకత పెరగడంతో.. ఆ అవకాశాన్ని కాంగ్రెస్ పార్టీ తమకు అనుకూలంగా మార్చుకోవాలని భావిస్తున్నది. ఇప్పటికీ క్షేత్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీకి ఓటు బ్యాంకు ఉన్నది. అందుకే సరైన అభ్యర్థిని నిలపడం ద్వారా కాంగ్రెస్ ఈ సీటును కైవసం చేసుకోవాలనే లక్ష్యంతో ఉంది.

### మైనంపల్లి హనుమంతరావు శిష్యుడు నక్క ప్రభాకర్ గౌడ్ కు టికెట్ డిమాండ్



రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు మూడు నెలల సమయమే ఉండటంతో కాంగ్రెస్ పార్టీలో ఎవరికి వారు టికెట్ల కోసం పోటీ పడుతున్నారు. కర్ణాటక ఎన్నికల విజయం తర్వాత తెలంగాణ కాంగ్రెస్‌లో జోష్ పెరిగింది. ఈ సారి అధికారంలోకి రావడం ఖాయమని అందరూ అంచనా వేసుకుంటున్నారు. ఈ క్రమంలోనే మైనంపల్లి హనుమంతరావు కాంగ్రెస్ పార్టీలో చేరుతారన్న విషయం తెలిసిందే మల్కాజ్గిరి నుండి కాంగ్రెస్ పార్టీలో పోటీ చేస్తున్నట్లు ప్రకటించారు అదేవిధంగా బీసీ నేత గా పేరుగాంచిన నక్క ప్రభాకర్ గౌడ్ కాంగ్రెస్ టికెట్ ఆశిస్తున్నట్లు మైనంపల్లి హనుమంతరావు శిష్యుడు కే మేడ్చల్ నియోజకవర్గం టికెట్ ఇవ్వాలని షరతులు పెట్టినారు. మేడ్చల్ జిల్లా ప్రజలకు నక్క ప్రభాకర్ గౌడ్ చేసింది శూన్యమని కాంగ్రెస్ పార్టీ విషయానికి వస్తే అసలు ఆయనకు క్యాడర్ తో ఎలాంటి సంబంధం లేదని అలాంటి వ్యక్తికి ఎలా టికెట్ కేటాయిస్తారని బహటంగా ప్రశ్నిస్తున్నారు. బీఆర్ఎస్ లో రెండు టికెట్లు కాంగ్రెస్ లో మూడు టికెట్లు మైనంపల్లి ఆశించడం విడ్డూరంగా మారింది.

### తీన్మార్ మల్లన్న మేడ్చల్ నియోజకవర్గ కాంగ్రెస్ టికెట్ నాదే



ఇదిలా ఉండగా చింతపండు నవీన్ కుమార్ అలియాస్ తీన్మార్ మల్లన్న కూడా మేడ్చల్ నియోజకవర్గంలో బరిలో దిగుతున్నారు. మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ నాదే అని ఆయన ప్రచారం చేసుకోవడం స్థానిక కాంగ్రెస్ నాయకులకు మింగుడు పడటం లేదు. సోషల్ మీడియతో పాటు తనకు ఉన్న యూట్యూబ్ ఛానల్ ద్వారా టికెట్ తనకు కన్ఫార్మ్ అయినట్లు ప్రచారం చేసుకుంటుండంపై పలువురు కాంగ్రెస్ నాయకులు మండిపడుతున్నారు. కాగా, నల్గొండ జిల్లాకు చెందిన ఒక కీలక నాయకుడు మల్లన్న వెనుక ఉన్నట్లు ప్రచారం జరగుతుతోంది. అందుకోసమే తీన్మార్ మల్లన్న అలా ప్రచారం చేసుకుంటున్నారని గుసగుసలు వినిపిస్తున్నాయి.

### మరోసారి కిచ్చన్నకే మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ టికెట్.?



2009లో మేడ్చల్ నుంచి గెలుపొందిన కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి 2014లో ఓడిపోయినా ఆయన కాంగ్రెస్ పార్టీతోనే కొనసాగుతున్నారు. గతంలో ఆయన పార్టీ మారుతారని వార్తలు వచ్చినా లక్ష్మారెడ్డి మాత్రం కాంగ్రెస్‌ను వీడలేదు. తాజాగా ఆయనకు ఉమ్మడి రంగారెడ్డి ఎన్నికల బాధ్యతలను కూడా కాంగ్రెస్ పార్టీ కట్టబెట్టింది. ఈ క్రమంలో ఆయనకే మేడ్చల్ టికెట్ మరోసారి దక్కుతుందని టికెట్టు ఇస్తే గెలుపు తథ్యమని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

### మేడ్చల్ కాంగ్రెస్ టికెట్ కోసం పోటీపడుతున్న జంగయ్య యాదవ్, హరివర్ధన్ రెడ్డి





లక్ష్మారెడ్డికి పోటీగా జంగయ్య యాదవ్, హరివర్ధన్ రెడ్డి టికెట్ కోసం పోటీ పడుతున్నారు. లక్ష్మారెడ్డి పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్న సమయంలో తామే పార్టీని నడిపించామని చెబుతున్నారు. ఎంతో కాలంగా పార్టీ కోసం కష్టపడి పని చేస్తున్నామని ఎన్నికల సమయంలో స్వార్థం కోసం ముందుకు వచ్చిన వ్యక్తికి పార్టీ టికెట్ ఎలా ఇస్తారని ప్రశ్నిస్తున్నారు. వరుసగా రెండు ఎన్నికల్లో లక్ష్మారెడ్డి ఓడిపోయిన విషయాన్ని కూడా వారు గుర్తు చేస్తున్నారు. ఇన్ని సంవత్సరాలుగా పార్టీ క్యాడర్ ను కాపాడుకుంటూ వచ్చామని ఇప్పుడు కొత్తగా వచ్చిన వారికి టికెట్ ఇవ్వడం ఎంతవరకు న్యాయమని హై కమాండ్ ను ప్రశ్నిస్తున్నారు.

### మండిపడుతున్న కాంగ్రెస్ హై కమాండ్

ఇప్పుడే ఎవరికి వారు టికెట్ తమకే వస్తుందని ప్రచారం చేసుకోవడంపై కాంగ్రెస్ రాష్ట్ర నాయకత్వం మండిపడుతోంది. ఎన్నికల సమయంలో అందరూ కలిసికట్టుగా పని చేయాలని ఈ సమయంలో టికెట్ల లొల్లి సరికాదని సూచిస్తోంది. టికెట్లను ఎవరెవరికి ఖరారు చేయాలనే విషయంపై సీనియర్లతో చర్చించి హైకమాండ్ ఒక నిర్ణయం తీసుకుంటుందని రాష్ట్ర నాయకులు చెబుతున్నారు. ఎవరికి టికెట్ ఇచ్చినా అందరూ కలిసి కట్టుగా పని చేసి గెలిపించాల్సిన బాధ్యత ఉందని చెబుతున్నారు. అయిన సరే కొంత మంది నాయకులు మాత్రం టికెట్ విషయంలో పట్టు వీడటం లేదు. తమకే టికెట్ అని మేడ్చల్‌లో ప్రచారం చేసుకుంటూ కార్యకర్తల్లో గందరగోళం సృష్టిస్తున్నారు. అదే కాకుండా కాంగ్రెస్ పార్టీలోని కొంతమంది పెద్దలు టికెట్లు ఇప్పిస్తామంటూ కోట్లు వసూళ్లు చేసుకుంటున్నారన్న ప్రచారం జరుగుతోంది.

# ఎన్నికలకు ముందు ఐదు వేల కోట్లు

## - బీఆర్ఎస్ కు రాల్చుతాయా ఓట్లు.?

హైదరాబాద్ (ప్రశ్న న్యూస్) బిల్లులు చెల్లించడం లేదని కాంట్రాక్టర్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఎమ్మెల్యేల క్యాంపు కార్యాలయాల ఎదుట ఆందోళన చేస్తున్నారు. పల్లె ప్రకృతి వనాలు, వైకుంఠధామాలు, డంపింగ్ యార్డులు నిర్మించిన సర్పంచులు తలలు పట్టుకుంటున్నారు. కొందరైతే ఆత్మహత్యలు చేసుకునేందుకు ప్రయత్నిస్తున్నారు. మరికొందరైతే భారత రాష్ట్ర సమితికి రాజీనామా చేస్తున్నారు. ఇప్పటికే క్షేత్రస్థాయిలో కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీల కార్డులతో బలం పుంజుకుంది. సాధారణంగా గ్రూపు కొట్లాటలు ఉండే ఆ పార్టీలో ఇప్పుడు కొత్త వాతావరణం కనిపిస్తుంది. దానికి భిన్నంగా భారత రాష్ట్ర సమితిలో నేతల మధ్య వివాదాలు పొడచూపుతున్నాయి. పైగా అధిష్టానం ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించినప్పటికీ వ్యతిరేక స్వరాలు వినిపిస్తున్నాయి. ఇన్ని సమస్యలకు నిధుల విడుదల ఒకటే పరిష్కార మార్గం అని కెసిఆర్ భావించారు. ఈ క్రమంలో ఒక కీలక నిర్ణయం తీసుకున్నారు.మరో రెండు వారాల్లో ముఖ్యమంత్రి ప్రత్యేక అభివృద్ధి నిధి నుంచి 5000 కోట్లు విడుదల చేస్తామని ఆయన కార్యాలయ వర్గాలు ప్రకటించాయి. వీటిని భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్యేల ఖాతాల్లో జమ చేస్తారని ప్రచారం జరుగుతోంది. ఎందుకంటే ప్రభుత్వం కేటాయించిన అరకొర నిధులు నిండుకున్నాయి. దీంతో ఎమ్మెల్యేలు ఏం చేయలేని పరిస్థితి. మరోవైపు భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం 2021 నుంచి ఎంపీలతో సమానంగా ఎమ్మెల్యేలకు సిడిఎఫ్ ను మూడు నుంచి ఐదు కోట్లకు పెంచింది. అయితే అంతకుముందు సంవత్సరాలలో కోవిడ్ ప్రభావం ఉన్న నేపథ్యంలో ప్రభుత్వం సిడిఎఫ్ కేటాయించలేదు. ఫలితంగా అప్పట్లో ఎమ్మెల్యేలు ఎటువంటి అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టలేకపోయారు. ఇక 2021 నుంచి సి డి ఎఫ్ రిలీజ్ అయినప్పటికీ అందులో మూడు కోట్ల నిధులను ప్రతి ఎమ్మెల్యే మన ఊరు మనబడి కింద ఖర్చు చేయాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. దీంతో ఒక్కొక్క ఎమ్మెల్యేకు రెండు కోట్లు మాత్రమే మిగిలాయి. ఆ రెండు కోట్లు కూడా ఏ మూలకు సరిపోకపోవడంతో బేల చూపులు చూడాల్సిన పరిస్థితి ఏర్పడింది. ఇప్పుడు ప్రస్తుతం ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో ఎమ్మెల్యేలు మొత్తం ప్రగతి భవన్ ను ఆశ్రయిస్తున్నారు. వచ్చేనెల 6న అసెంబ్లీ ఎన్నికలకు ఎన్నికల సంఘం నోటిఫికేషన్ ఇవ్వనున్న నేపథ్యంలో ఎమ్మెల్యేలలో ఆందోళన నెలకొంది.అయితే క్షేత్రస్థాయిలో పరిస్థితులు విరుద్ధంగా మారడం, ముందుగానే అభ్యర్థులను ప్రకటించినప్పటికి ఒకింత నిరాశ వాతావరణం నెలకొనడంతో నేరుగా ముఖ్యమంత్రి రంగంలోకి దిగినట్టు తెలుస్తోంది. అయితే బడ్జెట్లో ప్రభుత్వం ఎస్డిఎఫ్ కు పదివేల కోట్లు కేటాయించింది. ఇప్పుడు తమ వద్ద నిధులు లేకపోవడంతో ఎమ్మెల్యేలు వీటినుంచి నిధులు కోరుతున్నారు. అయితే ఇవి కూడా సరిపోవని వారు అంటున్నారు. ఈ నిధులు కాంట్రాక్టుల బకాయిలు చెల్లించేందుకు కూడా సరిపోవని వారు వాపోతున్నారు. అయితే ప్రభుత్వం చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలలో మెజారిటీ పనులను భారత రాష్ట్ర సమితికి చెందిన ప్రజాప్రతినిధులు చేశారు. ఇప్పుడు వీరంతా బకాయి బిల్లుల కోసం గగ్గోలు పెడుతున్నారు. వాటిని విడుదల చేయాలని ఎమ్మెల్యేలను కోరుతున్నారు. ఇంటలిజెన్స్ వర్గాల ద్వారా సమాచారం తెప్పించుకున్న ముఖ్యమంత్రి కేసీఆర్ ముఖ్యమంత్రి ప్రత్యేక అభివృద్ధిని గురించి ఐదువేల కోట్లను విడుదల చేయనున్నట్టు తెలుస్తోంది. ఈ నిధులు ఎన్నికల నోటిఫికేషన్ కంటే ముందే ఎమ్మెల్యేల ఖాతాల్లో జమ అవుతాయని తెలుస్తోంది. మరి ఈ ఐదు వేల కోట్లు ఓట్లను రాల్చుతాయా లేదా అనేది మరికొద్ది రోజుల్లో తేలనుంది.

# ముచ్చటగా మూడోసారి అంజద్ బాషాదే కడప



## మళ్లీ అధికారంలోకి వైఎస్సార్ సీపీ నే

**(వెంపటి విజయ్ కుమార్ - ప్రశ్న న్యూస్)** 2019లో జరిగిన ఎన్నికల్లో వైఎస్ జగన్మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కనివినీ ఎరుగని రీతిలో భారీ మెజారిటీతో అధికారంలోకి వచ్చింది. ఈ మేరకు ఆంధ్రప్రదేశ్ లో వైసీపీ ప్రభుత్వం ఏర్పడింది. ఈ నేపథ్యంలోనే ఏపీ మంత్రివర్గంలో దాదాపుగా ఐదుగురు ఉప ముఖ్యమంత్రులుగా ప్రమాణం స్వీకారం చేశారు. అయితే ఆ ఐదుగురిలో ఒకరిగా అంజాద్ బాషా గర్తింపు పొందారు. ఈ క్రమంలోనే ఆయనకు వైఎస్ జగన్, మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రిగా బాధ్యతలు అందించారు.

### కడప బాద్'షాగా అంజాద్ బాషా

ప్రస్తుతం అంజాద్ బాషా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర డిప్యూటీ సీఎంగా కొనసాగుతున్నారు. అయితే 2024లో మూడోసారి కడప నియోజకవర్గం బరిలో నిలవనున్నారు. మరోవైపు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన బాషా అన్ని వర్గాల నేతగా గుర్తింపు పొందడం విశేషం. 2009లో వైఎస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో బాషా కడప మున్సిపల్ కార్పొరేషన్ నుంచి కార్పొరేటర్‌గా రాజకీయ ప్రస్థానాన్ని ప్రారంభించారు. అనంతరం 2014లో జరిగిన ఎన్నికల్లో 30 వేలకుపైగా ఆధిక్యత సాధించి శాసనసభలో అడుగుపెట్టారు. 2024లో జరగనున్న ఎన్నికల్లో మరోసారి గెలిచి హ్యాట్రిక్ కొట్టేందుకు బాషా సర్వం సిద్ధం అయ్యారు. ఈసారి దాదాపుగా 70-80 వేల మెజారిటీ వస్తుందని కడపలో జోరుగా చర్చ జరుగుతోంది. వెనుకబడిన కడపను అన్ని రంగాల్లో ముందు వరుసలో నిలుపుతున్న బాషాకు ప్రజల మద్దతు రోజురోజుకూ పెరుగుతోంది. ఈ మేరకు రికార్డు మెజారిటీతో విజయం సాధించనున్నట్లు పార్టీ శ్రేణులు భావిస్తున్నారు.వైఎస్ జగన్ విధేయుడిగా బాషా రికార్డు మెజారిటీఅయితే వైఎస్ జగన్మోహన్ రెడ్డికి బాషా అత్యంత విధేయుడు. రెండోసారి 2019లో కడప నియోజకవర్గం నుంచి దాదాపుగా 50 వేలకుపైగా మెజారిటీతో విజయ దుందుభి మోగించారు. దీంతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో నాలుగో అత్యధిక మెజారిటీ సాధించిన నేతగా బాషా రికార్డు సృష్టించారు.



### పాఠశాల విద్యాభ్యాసం

కడపలోని హరూన్ సాబ్ వ్యాపార కుటుంబంలో అంజాద్ బాషా షేక్ బేపారి జన్మించారు. తర్వాత స్కూల్ ఎడ్యుకేషన్ ను నిర్మలా ఇంగ్లీష్ మీడియంలో పూర్తి చేశారు. సెయింట్ జోసెఫ్ జూనియర్ కళాశాలలో ఇంటర్మీడియట్ పూర్తి చేశారు. అనంతరం స్థానికంగానే ప్రభుత్వ కళాశాలలో ఆర్ట్స్ రంగంలో గ్రాడ్యుయేషన్ అభ్యసించి పట్టభద్రుడిగా గుర్తింపు పొందారు.

### జగన్ సర్కారును ఎవరు కూల్చినా కూలదు : బాషా

ఏపీకి రావాల్సిన హక్కుల కోసం మా నాయకుడు, ఈ రాష్ట్ర సీఎం జగన్ చేధిస్తారు. 151 మంది ఎమ్మెల్యేలతో భారీ బలం ఉన్న జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వాన్ని కూల్చే సత్తా ఎవరికీ లేదు. కేంద్రం నుంచి రావాల్సిన నిధుల కోసం ప్రధాన మంత్రి, హోంమంత్రిని సీఎం జగన్ కలుస్తూనే ఉంటారు.వైఎస్ జగన్ నేతృత్వంలోని ఏపీ సర్కారు బీసీ, ఎస్టీ, ఎస్సీ, మైనార్టీలకు అత్యదిక ప్రాధాన్యం కల్పించింది. మంత్రివర్గంలో దాదాపుగా 60 శాతం పదవులు అణగారిన, బలహీన, బీసీలకే జగన్ కేటాయించారు. వచ్చే 30 ఏళ్లు వైఎస్ జగన్ సీఎంగా ఉంటే ఆంధ్రప్రదేశ్ పేదరికం తొలిగిపోతుంది.



### 2024లోనూ ముఖ్యమంత్రి అయ్యేది వైఎస్ జగన్మోహన్ రెడ్డే

ఏపీ చరిత్రలోనే ఎవరూ చేయని రీతిలో సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులతో వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు, ఏపీ సీఎం జగన్ దూసుకెళ్తున్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమాన్ని ఆకాంక్షిస్తూ వారికేం కావాలో చూసుకుంటున్నారు. రాజకీయ పరంగానూ భారీగా బహుజనులకు, మైనారిటీలకు ఇదివరకు ఎన్నడూ లేని రీతిలో పదవులు అందించారు. ఆయా కులాలకు, మతాలకు అందరితో సమానంగా అసెంబ్లీలోకి వెళ్లేలా ఏర్పాట్లు చేశారు. ఈ మేరకు టిక్కెట్లు కేటాయించి సమసమాజ స్థాపనకు కృషి చేస్తున్నారు. మరికొన్ని వర్గాలకు కార్పోరేషన్లు ఏర్పాటు చేసి న్యాయం చేసి గుర్తింపునిచ్చారు. పేదలకు కావాల్సిన విద్యా వైద్యాన్ని బలోపేతం చేశారు. కార్పోరేట్ వైద్యానికి ధీటుగా పేదలకు ఆస్పత్రులు కట్టిస్తూ, ఆరోగ్యశ్రీని సమర్థంగా అమలు చేస్తున్నారు. విద్యలోనూ నాడు నేడు బడులతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందిస్తున్నారు. ఈ 2 పథకాలు సంపూర్ణంగా అమలు చేసిన రాష్ట్రం అభివృద్ధిలో పయనిస్తుంది. ఇప్పుడు ఏపీ ఇదే చేస్తోంది. రానున్న 30 ఏళ్లు ఏపీకి సీఎంగా వైఎస్ జగన్ ఉంటేనే పేదరికం తొలిగిపోతుంది, సామాన్యులకు న్యాయం జరుగుతుంది.

**- అంజాద్ బాషా, డిప్యూటీ సీఎం, ఆంధ్రప్రదేశ్**

Printed, Published & Owned by "Gouti Bala Sai Tilak" and Published at H.No : 8-2-293/82/10/80, Womens Co-operative Housing Society, Road No - 7, Jubilee Hills, Hyderabad - 500033, Telangana State. Printed at "Gowrish Offset Printers". H.No : 3-4-353, Barkatpura, Hyderabad-500027. Telangana State. Editor : "Vempati Vijay Kumar". "RNI No: TELTEL/2021/80267". Email : prajaprashna@gmail.com. Cell No : 9494055588